www.prajanaava.in

Telugu Daily

ప్రజానావ

ప్రతి అక్షరం జనం కోసం..

పేజీలు : 08 | వెల రూ.5.00

Published from: **Hyderabad, Rangareddy, Karimnagar** Circulated to: **Warangal, Khammam, Nalgonda, Mahabubnagar, Nizamabad**

హైదరాబాద్ | సంపుటి 01 | సంచిక: 86 | శుక్రవారం | 6 నవంబర్, 2026



ఓటరు నమోదుకు ఆధార్ తప్పనిసరి కాదు: ఈసీ 2



కేదార్‌నాథ్‌కు మంచు దుప్పటి!

ఉత్తరాఖండ్‌లోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం కేదార్‌నాథ్ పరిసరాలను మంచు దుప్పటి కప్పేసింది. తాజాగా కురిసిన మంచుతో చుట్టుపక్కల పర్వత శ్రేణులన్నీ తెల్లగా మారి కనువిందు చేస్తున్నాయి. నవంబర్ తొలి వారంలోనే హిమపాతం చోటుచేసుకోవడంతో ఈ ప్రాంతంలో చలి తీవ్రత పెరిగింది. ముఖ్యంగా ఎత్తైన ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు గణనీయంగా పడిపోవడంతో సాధారణ జనజీవనంపై ప్రభావం పడుతోంది. కేదార్‌నాథ్ ఆలయం సముద్రమట్టానికి సుమారు 3,583 మీటర్ల ఎత్తులో ఉండటంతో ఇక్కడ నవంబర్ నుంచి శీతాకాల ప్రభావం మరింత ఎక్కువగా ఉంటుంది. పగటి వేళల్లోనూ ఉష్ణోగ్రతలు సున్నా డిగ్రీలకు సమీపంలో నమోదవుతుండగా, రాత్రివేళల్లో మైనస్ 5 నుంచి మైనస్ 7 డిగ్రీల వరకు పడిపోతున్నాయి. ఎముకలు కొరికే చలి, మంచు గాలులు, గడ్డకట్టే ఉష్ణోగ్రతలతో ఈ ప్రాంతం శీతలమయంగా మారుతోంది.

ప్రపంచ పెట్టుబడులకు తెలంగాణ వేదిక

- డిసెంబరు 7 నుంచి మూడు రోజుల పాటు గ్లోబల్ సమ్మిట్
- భారత్ ఫ్యూచర్ సిటీలో ఆరు ప్రదర్శనశాలలు
- 52 రంగాలపై చర్చలు.. 3,500 మంది ప్రతినిధులకు ఆహ్వానాలు
- ఏర్పాట్లపై మంత్రులు, అధికారులతో సీఎం రేవంత్ సమీక్ష



ప్రజానావ, హైదరాబాద్: ప్రపంచ పెట్టుబడులకు తెలంగాణను ప్రధాన గమ్యస్థానంగా తీర్చిదిద్దే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం గ్లోబల్ సమ్మిట్–2026 కు సన్నాహాలు ముమ్మరం చేసింది. డిసెంబరు 7, 8, 9 తేదీల్లో భారత్ ఫ్యూచర్ సిటీలోని యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ ప్రాంగణంలో మూడు రోజుల పాటు ఈ అంతర్జాతీయ సదస్సు జరగనుంది. పరిశ్రమలు, సాంకేతికత, స్టార్టప్‌లు, వ్యవసాయం, విద్య, పర్యాటకం తదితర రంగాల్లో పెట్టుబడి అవకాశాలను ప్రపంచానికి పరిచయం చేయనున్నారు. సమ్మిట్ ఏర్పాట్లపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గురువారం సచివాలయంలో మంత్రులు, ఉన్నతాధికారులతో సమీక్షించారు. అంతర్జాతీయ ప్రతినిధులకు తరువాయి 2లో..

ప్రతి కుటుంబానికి రూ.5లక్షల బీమా 2

- 19న ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం ప్రారంభం
- అదే రోజు చీరల పంపిణీకి శ్రీకారం • కేబినెట్ భేటీలో కీలక నిర్ణయాలు



ఫ్రాన్స్‌లో కార్మికుల కదనభేరి

- వేతనాల పెంపు కోసం వీధుల్లోకి లక్షలాది మంది • విద్యార్థుల ఆందోళనకు కార్మిక సంఘాల మద్దతు
- ఆరు లక్షల మంది పాల్గొన్నట్లు ప్రభుత్వ ప్రకటన.. పలు నగరాల్లో హింస


పారిస్: వేతనాల పెంపు, మెరుగైన ప్రయోజనాల కోసం ఫ్రాన్స్‌లో కార్మికులు భారీ స్థాయిలో నిరసనలకు దిగారు. దేశవ్యాప్తంగా గురువారం నిర్వహించిన ఆందోళనల్లో సుమారు ఆరు లక్షల మంది పాల్గొన్నట్లు ఆ దేశ అంతర్గత వ్యవహారాల మంత్రి కార్యాలయం వెల్లడించింది. కొంతకాలంగా హైస్కూల్ విద్యార్థులు చేపడుతున్న నిరసనలకు సంఘీభావం ప్రకటిస్తూ కార్మికులు కూడా ఉద్యమంలో భాగస్వాములయ్యారు.

రాజధాని పారిస్‌తో పాటు లియోన్, మార్సెయ్ తదితర ప్రధాన నగరాల్లో ర్యాలీలు జరిగాయి. అధికశాతం ప్రాంతాల్లో ప్రదర్శనలు ప్రశాంతంగా ముగిసినప్పటికీ, లియోన్, నాంటెస్, పావ్, ఆర్లీన్స్, రెన్నెస్, టూలూస్ నగరాల్లో హింసాత్మక ఘటనలు చోటుచేసుకున్నట్లు అధికారులు తెలిపారు. మరోవైపు విద్యార్థుల ఆందోళనలు కూడా కొనసాగాయి. నిరసనల ప్రభావంతో దేశంలోని దాదాపు మూడో వంతు హైస్కూళ్లు మూతపడ్డాయి. కార్మికుల వేతనాల డిమాండ్లకు, విద్యార్థుల ఉద్యమానికి మధ్య పెరుగుతున్న ఐక్యత ఫ్రాన్స్‌లో ఆందోళనలను మరింత విస్తృతం చేసింది.



ఓటమికి ఇరాన్ యుద్ధమే కారణం

- ఇజ్రాయెల్‌తో సంబంధాలపైనా పునరాలోచన అవసరం 2
- అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ రిపబ్లికన్ పార్టీ మద్దతుదారులను ఆకట్టుకునే వ్యూహం?
- ట్రంప్‌కు దూరం దూరంగా



వియత్నాం ఎందుకు వెళ్లారు?

- రాహుల్‌కు అమిత్ షా సూటి ప్రశ్న 2



కొడంగల్‌పై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి

- ఈ నెల 7 నుంచి 9 వరకు సీఎం రేవంత్ పర్యటన
- 50వేల మంది రైతులతో హకీంపేటలో భారీ బహిరంగ సభ
- రైతుమేళా, పారిశ్రామిక ప్రదర్శన ప్రారంభం

ప్రజానావ, హైదరాబాద్: కొడంగల్ నియోజకవర్గ అభివృద్ధి పై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. ఈ నెల 7 నుంచి 9వ తేదీ వరకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అక్కడ పర్యటించ నున్నారు. ఈ సందర్భంగా రూ.9,053.48 కోట్లతో చేపట్ట నున్న అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేయడంతోపాటు, రూ.46.08 కోట్లతో నిర్మాణం పూర్తయిన ప్రభుత్వ భవనాల ను ప్రారంభించనున్నారు. మెగా రైతు మేళా, ఇండస్ట్రియల్ ఎక్స్‌పోను ప్రారంభించి రైతులు, శాస్త్రవేత్తలు, పారిశ్రామికవే త్తలు, మహిళా సంఘాల ప్రతినిధులతో సమావేశమవుతారు. కొడంగల్‌లో రహదారులు, రేడియల్ రోడ్డు, బస్‌స్టాండ్లు, తెలంగాణ పబ్లిక్ స్కూళ్లు, వ్యవసాయ కళాశాల, స్కిల్ డెవల ప్‌మెంట్ సెంటర్, సమీకృత ప్రభుత్వ కార్యాలయ సము దాయం వంటి మౌలిక వసతుల పనులు చేపట్టనున్నారు. ఎంఎన్‌కేఎల్‌ఐఎస్ రెండో దశ పనులతోపాటు ఆలయాలు, మఠాల అభివృద్ధికి నిధులు కేటాయించారు. హకీంపేట ఇండస్ట్రియల్ కారిడార్‌లో పర్యాటక హోటల్, లగచర్లలో పామాయిల్ ఫ్యాక్టరీ ఏర్పాటుకు కూడా చర్యలు తీసుకోను న్నారు. ఈ నెల 7న హకీంపేట చేరుకోనున్న సీఎం రైతు మే ళా, పారిశ్రామిక ప్రదర్శనను ప్రారంభించి రైతులు, పారిశ్రా మికవేత్తలతో చర్చిస్తారు. 8న మహిళా సంఘాల ప్రతినిధుల తో సమావేశమై పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేస్తారు. పూర్తయిన పాఠశాలలు, కళాశాలలు, పోలీస్‌స్టేష న్లు, ఆరోగ్య కేంద్రాలు, ప్రభుత్వ కార్యాలయాలను ప్రారం భించనున్నారు. 9న హకీంపేటలో సుమారు 50 వేల మంది



రైతులతో నిర్వహించే బహిరంగ సభలో ప్రసంగిస్తారు. ఉమ్మడి మహబూబ్‌నగర్‌తోపాటు రంగారెడ్డి, సంగారెడ్డి, మెదక్, మేడ్చల్ జిల్లాల నుంచి రైతులను సమీకరించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.

ప్రపంచ పెట్టుబడులకు తెలంగాణ వేదిక

(మొదటిపేజీ తరువాయి)

వసతి, భద్రత, రవాణా, ప్రొటో కాల్ విషయంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుం డా ప్రత్యేక అధికారులను నియమించాలని ఆదే శించారు. ఇతర రాష్ట్రాల ము ఖ్యమంత్రులు, పెట్టు బడులకు ఆసక్తి చూపే పారిశ్రామికవేత్తలను ఆహ్వానించా లని, ఈ నెల 15 నాటికి పూర్తి కార్యాచరణ సిద్ధం చేయాలని సూచించారు. సమ్మి ట్‌లో రక్షణ, ఏరోస్పేస్, సైబర్ సెక్యూరిటీ రంగాలపై రక్షా ఎక్స్ పో, యానిమేషన్, గేమింగ్ రంగాల కోసం ఇండి యా జాయ్, ఫార్మా అండ్ లైఫ్ సైన్సెస్, వ్యవసాయ అనుబంధ రంగాలు, స్టార్టప్‌లు, విద్యకు సంబంధిం చిన ప్రదర్శనలు నిర్వహిం చనున్నారు. గతేడాదితో పోలిస్తే ఈసారి ఆరు ఎక్స్‌పో హాళ్లను ఏర్పాటు చేస్తున్నా రు. స్టార్టప్ పెవిలియన్‌లో 136 సంస్థల ఆవిష్కరణలను ప్రదర్శించనుండగా, ఫార్మా ఎక్స్‌పోలో 60 కంపెనీలు పాల్గొననున్నాయి. వ్యవసాయ ప్రదర్శనలో ఆధునిక సాగు పద్ధతులు, డ్రోన్లు, పాడి, మత్స్య, ఆహార శుద్ధి రంగాలకు చోటు కల్పించనున్నారు.

52 రంగాల సమావేశాలు

సమ్మిట్‌లోని నాలుగు ప్రధాన హాళ్లలో 52 రంగాలకు సంబంధించి సమావేశాలు నిర్వహించనున్నారు. ఇందుకోసం 25 రంగాలవారీ ఎగ్జిక్యూటివ్ కౌన్సిళ్లను ఏర్పాటు చేశారు. దాదాపు 3,500 మంది ప్రతినిధులకు ఆహ్వానాలు పంపనున్నా రు. తెలంగాణ చరిత్ర, సంస్కృతి, చేనేత, బతుకమ్మ, కాకతీయ శిల్పకళతోపాటు పర్యాటక, పారిశ్రామిక అవకాశాలను ప్రత్యేక పెవిలియన్‌లో ప్రదర్శించనున్నారు. డిసెంబరు 8న ప్రత్యేకంగా క్లైమేట్ కాంక్లేవ్ నిర్వహించనున్నారు. ఇందులో సుమా రు 200 మంది శాస్త్రవేత్తలు, రైతులు, నిపుణులు పాల్గొని ఎలానినో ప్రభావం, వాతావరణ మార్పులు, కరువు నివారణ, వ్యవసాయం, తాగునీటి భద్రత తదితర అంశాలపై చర్చించనున్నారు. వాతావరణ సవాళ్లను ఎదుర్కొనేందుకు తక్షణ, దీర్ఘకాలిక కార్యాచరణ రూపొందించాలని సీఎం అధికారులను ఆదేశించారు. ఏర్పాట్ల పర్యవేక్షణకు ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అధ్యక్షతన మంత్రివర్గ ఉపసంఘాన్ని కూడా ఏర్పాటు చేశారు.

ప్రతి కుటుంబానికి రూ.5 లక్షల బీమా

- 19న ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం ప్రారంభం అదేరోజు ఇందిరమ్మ చీరల పంపిణీకి శ్రీకారం
- ఎస్సీ, ఎస్టీలకు వేర్వేరు కమిషన్లు.. కోర్టులకు 136 పోస్టులు



ప్రజానావ, హైదరాబాద్: రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి రూ.5 లక్షల జీవిత బీమా కల్పించే 'ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా' పథకాన్ని ఈ నెల 19న ప్రారంభించాలని రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయించింది. అదే రోజు ఇందిరమ్మ చీరల పంపిణీని కూడా చేపట్టనుంది. ఈ నెల 20 నుంచి 30 వరకు ఇందిరమ్మ కమిటీలు ఇంటింటికీ వెళ్లి అర్హుల నుంచి దరఖాస్తులు సేకరిస్తాయి. గురు వారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్యక్షతన సచి వాలయంలో జరిగిన కేబినెట్ సమావేశ నిర్ణయా లను మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడిం చారు. మాజీ ప్రధాని ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా నవంబర్ 19న సిద్దిపేటలో భారీ బహిరంగ సభ నిర్వహించి, ఈ రెండు పథకాలను ప్రారంభించనున్నారు. దరఖాస్తులను సేకరించిన కమిటీలు తహశీల్దార్లు, గ్రామ పంచాయతీ కార్యద ర్శులకు అందజేస్తాయి. ఇప్పటికే పూర్తయిన 2.25 లక్షల ఇందిరమ్మ ఇళ్లలో దీపావళి వేడుకలు నిర్వహించాలని కేబినెట్ నిర్ణయించింది. నవంబర్ 7 నుంచి 9 వరకు కొడంగల్‌లో పర్యటించనున్న సీఎం.. అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రా రంభోత్సవాలు చేయనున్నారు.

9న రైతు సభ ని ర్వహించి సాగు అవకాశాలపై అవగాహన కల్పిం చనున్నారు. ప్రస్తుతం ఉన్న ఉమ్మడి ఎస్సీ, ఎస్టీ కమిషన్ స్థానం లో రెండు ప్రత్యేక కమిషన్లు ఏర్పాటు చేయాలని కేబినెట్ నిర్ణయించింది. ఒక్కో కమిషన్‌లో చైర్మన్‌తో పాటు ఐదుగురు సభ్యులు ఉంటారు. ఇందుకు సంబంధించిన 2003 చట్టం రద్దు ప్రతిపాదనకు ఆమోదం తెలిపింది. అగ్నిప్ర మాదాల నివారణ, భవనాల భద్రతా నిబంధనల కు సంబంధించి ఫైర్ సర్వీస్ చట్ట సవరణ ఆర్డినెన్స్‌కూ పచ్చజెండా ఊపింది. సర్వే, సరిహ ద్దుల చట్టంలోని అప్పీల్ గడువును 60 రోజుల నుంచి 30 రోజులకు తగ్గించాలని నిర్ణయించింది. న్యాయస్థానాల్లో సిబ్బంది కొరతను తీర్చేందుకు 136 పోస్టుల మంజూరుకు ఆమోదం తెలిపింది. కాటారం, ఎల్కతుర్తి కోర్టులకు 56, సిద్దిపేట, చౌటుప్పల్, మహబూబాబాద్, వేములవాడ అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టులకు 80 పోస్టులు కేటాయించనుంది.

అధికారిక అరెస్టుతో సంబంధం లేదు

- అదుపులోకి తీసుకున్నప్పటి నుంచే లెక్క
- నిర్బంధ సమయాన్ని దాచిపెట్టి న్యాయ విచారణను ఆలస్యం చేయొద్దు
- మేజిస్ట్రేట్లు అదుపులోకి తీసుకున్న సమయాన్ని నమోదు చేయాలి: సుప్రీంకోర్టు

న్యూఢిల్లీ: పోలీసుల అదుపులోకి వెళ్లిన వ్యక్తికి రాజ్యాంగం కల్పించిన 24 గంటల్లో న్యాయస్థానం ముందు హాజరయ్యే హక్కును కాపాడే విషయంలో సుప్రీంకోర్టు కీలక తీర్పునిచ్చింది. అధికారికంగా అరెస్టు చేసిన సమయం నుంచి కాకుండా, పోలీసులు తొలిసారిగా అదుపులోకి తీసుకున్న క్షణం నుంచే 24 గంటల గడువు ప్రారంభమవుతుందని స్పష్టం చేసింది. అరెస్టు ప్రక్రియను ఆలస్యం చేయడం ద్వారా ఈ రాజ్యాంగబద్ధమైన గడువును పొడిగించేందుకు పోలీసులకు అవకాశం లేదని తేల్చిచెప్పింది. నిందితుడిని మేజిస్ట్రేట్ ముందు హాజరుపరిచినప్పుడు పోలీసులు అదుపులోకి తీసుకున్న తేదీ, సమయాన్ని తప్పనిసరిగా నమోదు చేయాలని ధర్మాసనం ఆదేశించింది. 24 గంటల్లోగా కోర్టు ముందు ప్రవేశపెట్టారా లేదా అనే అంశాన్ని మేజిస్ట్రేట్లు పరిశీలించాలని సూచించింది. అరెస్టుకు ముందు నిర్బంధంలో ఉంచిన సమయాన్ని 24 గంటల లెక్కింపు నుంచి మినహాయించవచ్చన్న ఒడిశా, మద్రాస్, కేరళ హైకోర్టుల అభిప్రాయాలను సుప్రీంకోర్టు తోసిపుచ్చింది. అరెస్టు చేసిన ప్రదేశం నుంచి న్యాయస్థానానికి చేరుకునేందుకు పట్టే ప్రయాణ సమయాన్ని మినహాయిస్తే, ఇతర కారణాలతో 24 గంటల గడువును పొడిగించడానికి వీల్లేదని స్పష్టం చేసింది. అదుపులోకి తీసుకోవడం, అధికారికంగా అరెస్టు చేయడం మధ్య వ్యత్యాసాన్ని చూపి నిందితుడి న్యాయపరమైన హక్కులను దెబ్బతీయలేరని పేర్కొంది. ఈ తీర్పు పోలీసుల నిర్బంధ ప్రక్రియపై జవాబుదారీతనాన్ని పెంచడంతోపాటు, వ్యక్తుల ప్రాథమిక హక్కులకు మరింత రక్షణ కల్పించనుంది.

ఆధార్ జిరాక్స్‌కు ఇక చెక్

- ఆఫ్‌లైన్ వెరిఫికేషన్‌కు 300 సంస్థలకు యూఐడీఏఐ అనుమతి
- హోటళ్లు, ఆసుపత్రులు, విద్యాసంస్థలు సహా పలు రంగాలకు విస్తరణ
- పేపర్‌లెస్ విధానంలో భద్రతతో కూడిన గుర్తింపు ధ్రువీకరణ



న్యూఢిల్లీ: గుర్తింపు ధ్రువీకరణ కోసం ఆధార్ కార్డు జిరాక్స్ ప్రతులను సేకరించే విధానానికి క్రమంగా స్వస్తి పలికే దిశగా భారత విశిష్ట గుర్తింపు ప్రాధికార సంస్థ (యూఐడీఏఐ) కీలక ముందడుగు వేసింది. ఆధార్ ఆఫ్‌లైన్ వెరిఫికేషన్ కోరే సంస్థల (ఓవీఎస్ ఈ) విభాగంలో ఇప్పటివరకు 300 సంస్థలకు అను మతి కల్పించింది. ఈ ఏడాది జనవరిలో ఈ విధానా న్ని ప్రారంభించినప్పటి నుంచి ఈ స్థాయిలో సంస్థలు భాగస్వాములు కావడం విశేషం. హోటళ్లు, ఆతిథ్య రంగం, వైద్యం, విద్య, ఈవెంట్లు, గిగ్ ఎకానమీతో పాటు వినియోగదారులకు నేరుగా సేవలందించే సంస్థలకు ఈ విధానాన్ని విస్తరిస్తున్నట్లు యూఐడీ ఏఐ వెల్లడించింది.

భద్రతతో.. కాగిత రహిత ధ్రువీకరణ

ప్రస్తుతం పలు సంస్థలు గుర్తింపు ధ్రువీకరణకు ఆధా ర్ కార్డు జిరాక్స్ ప్రతులను తీసుకుని తమ రికార్డుల్లో భద్రపరుస్తున్నాయి. అయితే ఆధార్ చట్టం ప్రకారం ఈ విధంగా ఆధార్ ప్రతులను సేకరించడం అనుమ తించదగినది కాదు. ఈ నేపథ్యంలో ఆఫ్‌లైన్ వెరిఫికే షన్ విధానం ద్వారా వ్యక్తుల అనుమతితోనే డిజిటల్ రూపంలో గుర్తింపును ధ్రువీకరించుకునే అవకాశం కల్పిస్తున్నట్లు సంస్థ తెలిపింది. దీనివల్ల భౌతిక పత్రాల సేకరణ తగ్గడంతోపాటు వ్యక్తిగత సమాచార భద్రత కు ప్రాధాన్యం లభిస్తుందని పేర్కొంది.

సమాచారం నియంత్రణ

ఆధార్ యాప్ వినియోగం పెరుగుతున్న నేపథ్యంలో కొత్త విధానం మరింత ప్రాధాన్యం సంతరించుకుంద ని యూఐడీఏఐ వివరించింది. వ్యక్తుల గోప్యతకు భంగం కలగకుండా, వారి అనుమతితోనే అవసరమై న సమాచారాన్ని ధ్రువీకరించుకునేలా ఈ వ్యవస్థను రూపొందించినట్లు తెలిపింది. డిజిటల్ వ్యక్తిగత డేటా పరిరక్షణ (డీపీడీపీ) చట్ట నిబంధనలకు అనుగుణం గా సమాచార సేకరణను పరిమితం చేస్తూ, సేవలను సులభతరం చేయడమే లక్ష్యమని పేర్కొంది.

ఓటమికి ఇరాన్ యుద్ధమే కారణం

- ఇజ్రాయెల్‌తో సంబంధాలపైనా పునరాలోచన అవసరం
- అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్
- రిపబ్లికన్ పార్టీ మద్దతుదారులను ఆకట్టుకునే వ్యూహం?
- ట్రంప్‌కు దూరం దూరంగా



వాషింగ్టన్: అమెరికా మధ్యంతర ఎన్నికల్లో రిపబ్లిక న్ పార్టీ ఓటమి ఆ దేశ రాజకీయాల్లోనే కాకుండా అధికార పక్షంలోనూ విభేదాలకు తెరతీసింది. సెనెట్, ప్రతినిధుల సభ రెండింటినీ డెమోక్రాట్లు కైవసం చేసుకోవడంతో అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విధానాలపై సొంత పార్టీ నేతల నుంచే అసంతృప్తి వ్యక్తమవుతోంది. ముఖ్యంగా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ చేసిన వ్యాఖ్యలు రాజకీయంగా ప్రాధాన్యం సంతరించుకున్నాయి. ఇరాన్‌తో యుద్ధం, పెరిగిన జీవన వ్యయం, ఇజ్రాయెల్‌తో సంబంధాలే ఓటమికి ప్రధాన కారణాలని ఆయన పేర్కొన్నారు. 2028 అధ్యక్ష ఎన్నికలపై దృష్టి పెట్టిన వాన్స్.. ట్రంప్ విధానాలకు భిన్నమైన వైఖరిని ప్రదర్శిస్తున్నారన్న చర్చ మొదలైంది. ఎన్నికల ఫలితాలపై సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో సుదీర్ఘంగా స్పందించిన వాన్స్.. ఓటింగ్ శాతం తగ్గడం వల్ల రిపబ్లికన్లు ఓడిపోలేదని అభిప్రాయపడ్డారు. 2024లో తమకు మద్దతిచ్చిన ఓటర్లలో చాలామంది ఈసారి అసంతృప్తితో డెమోక్రాట్లకు ఓటు వేసినట్లు ఓ సర్వే నివేదికను ఉటంకించారు. ఇరాన్‌తో యుద్ధం కారణంగా పెరిగిన ద్రవ్యోల్బణం, ఇంధన ధరలు, జీవన వ్యయం ఓటర్లపై ప్రభావం చూపాయని విశ్లేషించారు. ఇజ్రాయెల్‌తో అమెరికా దౌత్య సంబం ధాలపైనా ప్రజల్లో అసంతృప్తి ఉందని పేర్కొన్నారు. సెనెట్‌ను కోల్పోయినా యుద్ధం కొనసాగించడం సరైన నిర్ణయమేనని ఎవరైనా భావిస్తే అలా వాదిం చవచ్చంటూ ట్రంప్ నిర్ణయంపై పరోక్షంగా అసమ్మ తి వ్యక్తం చేశారు.

ఇజ్రాయెల్ విధానాలపైనా అభ్యంతరం

ఇరాన్ విషయంలో ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు చేసిన సూచనలను వాషింగ్టన్ గుడ్డిగా అనుసరించకూడదన్నది వాన్స్ వైఖరిగా తెలుస్తోం ది. నెతన్యాహు చెప్పిన ప్రతి అంశమూ తప్పేనని ఆయన ప్రైవేటు సంభాషణల్లో వ్యాఖ్యానించినట్లు 'యాక్సియోస్' కథనం వెల్లడించింది. అమెరికా విదేశాంగ విధానాన్ని ఇజ్రాయెల్‌కు అనుగుణంగా మార్చకూడదని, అంతులేని విదేశీ యుద్ధాల్లో దేశం చిక్కుకోవడం సరికాదని వాన్స్ అభిప్రాయపడ్డారు. 2024 ఎన్నికలకు ముందు ట్రంప్ సైతం విదేశీ యుద్ధాలకు దూరంగా ఉండాలన్న వైఖరిని ప్రదర్శిం చడం గమనార్హం.

2028 ఎన్నికలే లక్ష్యంగా వ్యూహం?

అమెరికా రాజ్యాంగం ప్రకారం ఒక వ్యక్తి రెండుసార్లకు మించి అధ్యక్షుడిగా ఎన్నికయ్యేందు కు అవకాశం లేదు. దీంతో 2028 ఎన్నికల్లో ట్రంప్ పోటీకి అవకాశం లేకపోవడంతో రిపబ్లికన్ పార్టీ తరపున వాన్స్ అభ్యర్థిత్వంపై చర్చ జరుగుతోంది. ఈ నేపథ్యంలో ట్రంప్ విధానాల నుంచి తనను తాను వేరు చేసుకుంటూ పార్టీ మద్దతుదారులతో పాటు అసంతృప్త ఓటర్లను ఆకర్షించే ప్రయత్నం చేస్తున్నట్లు విశ్లేషణలు వెలువడుతున్నాయి. ఇరాన్‌తో యుద్ధానికి ముగింపు పలకడం, ద్రవ్యో ల్బణం, జీవన వ్యయాన్ని తగ్గించడం, అమెరికా ప్ర యోజనాలకు ప్రాధాన్యం ఇవ్వడం, ఇజ్రాయెల్‌తో సంబంధాలను పునఃసమీక్షించడం వంటి అంశాల ను వాన్స్ తన పోస్టులో ప్రస్తావించారు. ఎన్నికల ఓటమి నేపథ్యంలో రిపబ్లికన్ పార్టీ భవిష్యత్తు దిశపై చర్చ మొదలైన వేళ.. వాన్స్ వ్యాఖ్యలు ట్రంప్ శిబిరంలోనూ, పార్టీ వర్గాల్లోనూ ఆసక్తికర పరిణామాలకు దారితీస్తున్నాయి.

వియత్నాం ఎందుకు వెళ్లారు?

- అక్కడ ఎవరెవరిని కలిశారు.. ఎన్నాళ్లు ఉన్నారు?
- రాహుల్ విదేశీ పర్యటన వివరాలు వెల్లడించాలి
- కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా
- విపక్ష నేత పర్యటనల వివరాలు ప్రజలకు తెలియాలని డిమాండ్



చండీగఢ్: కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ విదేశీ పర్యటనలపై కేంద్ర హోంమంత్రి అమిత్ షా ప్రశ్నలు సంధించారు. ఆయన ఇటీవల వియత్నాం పర్యటనకు వెళ్లిన నేపథ్యంలో.. ఆ పర్యటన ఉద్దేశం, అక్కడ ఎవరెవరిని కలిశారు, ఎన్నాళ్లు ఉన్నారనే వివరాలను ప్రజలకు వెల్లడించాలని డిమాండ్ చేశారు. రాజ్యాంగబద్ధమైన పదవిలో ఉన్న ప్రతిపక్ష నేత విదేశీ పర్యటనల గురించి తెలుసుకునే హక్కు ప్రజలకు ఉందని పేర్కొన్నారు. హరియాణాలోని కర్నాల్‌లో గురువారం బీజేపీ నిర్వహించిన 'ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించండి.. అరాచకత్వాన్ని నిర్మూలించండి' ర్యాలీలో అమిత్ షా పాల్గొని ప్రసంగించారు. ఎన్నికల్లో ఈవీఎంల పనితీరుపై రాహుల్ అభ్యంతరాలు వ్యక్తం చేయడాన్ని ప్రస్తావిస్తూ.. ఈవీఎంలు లోపభూయిష్టమైతే కేరళ, తెలంగాణ, హిమాచల్‌ప్రదేశ్‌లలో కాంగ్రెస్ ఎలా అధికారంలోకి వచ్చిందని ప్రశ్నించారు. ప్రభుత్వ విధానాలపై చర్చించాలంటే పార్లమెంటుకు రావాలని సూచించారు. ప్రధాని మోదీతో బహిరంగ చర్చకు రావాలంటూ రాహుల్ విసిరిన సవాలుపైనా షా స్పందించారు. మోదీతో చర్చకు ముందు హరియాణా బీజేపీ యువమోర్చా అధ్యక్షుడితో చర్చకు సిద్ధం కావాలని వ్యాఖ్యానించారు. ప్రధాని మోదీతోనే చర్చించాలనుకుంటే ఆయనకు అధికారికంగా లేఖ రాయాలని సూచించారు. ఈ నెల 1న ఢిల్లీలో ఇండియా కూటమి నిర్వహించిన నిరసనను 'చొరబాటుదారుల రక్షణ ర్యాలీ'గా అభివర్ణించారు.

కాంగ్రెస్ ఎదురుదాడి

అమిత్ షా వ్యాఖ్యలపై కాంగ్రెస్ తీవ్రంగా స్పందించింది. కేంద్ర హోంమంత్రిగా బాధ్యతలు సమర్థంగా నిర్వహించలేకపోతున్నారని, ఆ పదవికి రాజీనామా చేసి తిరిగి భాజపా అధ్యక్ష బాధ్యతలు చేపట్టాలని ఎద్దేవా చేసింది. దేశంలోకి చొరబాట్లు పెరగడం, పుల్వామా, పహల్గాం ఉగ్రదాడులు, ఎర్రకోట సమీపంలో పేలుడు ఘట నలు చోటుచేసుకోవడంపై షా బాధ్యత వహించాలని కాంగ్రెస్ మీడియా, ప్రచార విభాగం చీఫ్ పవన్ ఖేడా విమర్శించారు. హోంశాఖ పనితీరుపై సమాధానం చెప్పకుండా ప్రతిపక్ష నేత పర్యటనలపై ప్రశ్నలు వేయడం ఏమిటని నిలదీశారు.

విశాఖలో భారత్-శ్రీలంక తొలి వన్డే

- వాయు కాలుష్యం, వాతావరణ ప్రతికూలతల ముప్పుతో వేదిక మార్పు

న్యూఢిల్లీ: భారత్–శ్రీలంక వన్డే సిరీస్ తొలి మ్యాచ్ వేదిక మారింది. డిసెంబరు 13న ఢిల్లీలో జరగాల్సిన ఈ మ్యాచ్‌ను విశాఖపట్నానికి తరలిస్తూ భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ) గురువారం నిర్ణయం తీసుకుంది. దేశ రాజధా నిలో వాయు కాలుష్యం అధికంగా ఉండే అవకాశం, వాతావరణ పరిస్థితుల ప్రతికూలతతో పాటు అరుణ్ జైట్లీ (ఫిరోజ్ షా కోట్లా) స్టేడియంలో పునరుద్ధరణ పనులు చేపడుతుండటంతో ఈ మార్పు జరిగింది. స్టేడియం అవుట్‌ఫీల్డ్‌లో కొత్తగా గడ్డి పరిచే పనులు జరుగుతున్న నేపథ్యంలో మ్యాచ్ నిర్వహణకు ఇబ్బందులు తలెత్తవచ్చని ఢిల్లీ, జిల్లా క్రికెట్ సంఘం (డీడీసీఏ) భావించింది. ఈ మేరకు మ్యాచ్‌ను మరో వేదికకు మార్చాలని బీసీసీఐని కోరింది. డీడీసీఏ విజ్ఞప్తిని పరిశీలించిన బీసీసీఐ.. మ్యాచ్‌ను విశాఖపట్నంలోని ఏసీఏ–వీడీసీఏ క్రికెట్

స్టేడియానికి తరలించినట్లు ప్రకటనలో వెల్లడించింది. శ్రీలంక జట్టు భారత పర్యటనలో భాగంగా మూడు వన్డేలు, మూడు టీ20 మ్యాచ్‌లు ఆడనుంది. డిసెంబరు 13న తొలి వన్డేతో ఈ సిరీస్ ప్రారంభం కానుంది.

మట్టిని కాపాడుకుందాం

భవిష్యత్తును నిలబెట్టుకుందాం!

ఖేత్ బచావో అభియాన్ -రబీ 2026తో సుస్థిర వ్యవసాయానికి ముందడుగు



వేల సంవత్సరాల పాటు జరిగే సహజ మార్పుల వల్ల మట్టి తయారవుతుంది. ఎండ, వాన, గాలి, ఉష్ణోగ్రతల మార్పుల వల్ల పెద్ద పెద్ద రాళ్లు క్రమంగా చిన్న చిన్న కణాలుగా మారుతాయి. వీటికి మొక్కలు, జంతువులు, సూక్ష్మజీవుల అవశేషాలు కలవడంతో నేలలో సేంద్రియ పదార్థం ఏర్పడుతుంది. నేల ఏర్పడటంలో మాతృశిలలు, వాతావరణం, భూమి ఆకారం, జీవరాశులు, కాలం ముఖ్యమైన పాత్ర పోషిస్తాయి. వీటి ప్రభావంతోనే నల్లరేగడి నేలలు, ఎర్ర నేలలు, ఒండ్రు నేలలు, ఇసుక నేలలు వంటి వివిధ రకాల నేలలు ఏర్పడతాయి.

6

ఇస్రో విడుదల చేసిన Desertification and Land Degradation Atlas of India – 2021 ప్రకారం, 2018–19 సంవత్సరానికి సంబంధించి భారతదేశంలో సుమారు 97.85 మిలియన్ హెక్టార్ల భూమి, అంటే దేశ భౌగోళిక విస్తీర్ణంలో 29.77 శాతం భూక్షీణత లేదా ఎడారీకరణ ప్రభావానికి గురైంది. అదే కాలానికి తెలంగాణలో సుమారు 36.39 లక్షల హెక్టార్ల భూమి, అంటే రాష్ట్ర విస్తీర్ణంలో 31.68 శాతం భూభాగం భూక్షీణత ప్రభావంలో ఉన్నట్లు అట్లాస్ పేర్కొంది. ఈ గణాంకాలు మనకు ఒక విషయాన్ని స్పష్టం చేస్తున్నాయి. నేలను కాపాడుకోవడానికి ఇప్పటి నుంచే తగిన చర్యలు తీసుకోవాలి.

నేల మన వ్యవసాయానికి ఆధారం. రైతు జీవితానికి, మన ఆహారానికి, పర్యావరణ సమతుల్యతకు మట్టితో ఎంతో దగ్గరి సంబంధం ఉంది. మనం తినే ఆహారం పండాలన్నా, మొక్కలు పెరగాలన్నా ఆరోగ్యమైన నేల అవసరం. అలాంటి నేలను కాపాడుకోవడం మనందరి బాధ్యత. ఎందుకంటే నేల ఆరోగ్యం దెబ్బతింటే పంటల దిగుబడి తగ్గుతుంది. రైతుల ఆదాయంపై ప్రభావం పడుతుంది. చివరికి భవిష్యత్ తరాలకు ఆహార కొరత ఏర్పడే ప్రమాదం కూడా ఉంది.

నేల ఎలా ఏర్పడుతుంది?

నేల ఒక్కరోజులో ఏర్పడదు. వేల సంవత్సరాల పాటు జరిగే సహజ మార్పుల వల్ల మట్టి తయారవుతుంది. ఎండ, వాన, గాలి, ఉష్ణోగ్రతల మార్పుల వల్ల పెద్ద పెద్ద రాళ్లు క్రమంగా చిన్న చిన్న కణాలుగా మారుతాయి. వీటికి మొక్కలు, జంతువులు, సూక్ష్మజీవుల అవశేషాలు కలవడంతో నేలలో సేంద్రియ పదార్థం ఏర్పడుతుంది. నేల ఏర్పడటంలో మాతృశిలలు, వాతావరణం, భూమి ఆకారం, జీవరాశులు, కాలం ముఖ్యమైన పాత్ర పోషిస్తాయి. వీటి ప్రభావంతోనే నల్లరేగడి నేలలు, ఎర్ర నేలలు, ఒండ్రు నేలలు, ఇసుక నేలలు వంటి వివిధ రకాల నేలలు ఏర్పడతాయి. నేల ఏర్పడటానికి వందల నుంచి వేల సంవత్సరాలు పట్టవచ్చు. కానీ అడవులను నరికివేయడం, అధిక మేత, అశాస్త్రీయ వ్యవసాయ పద్ధతులు, వర్షపు నీటి ప్రవాహం వల్ల పైపొరలో ఉండే సారవంతమైన మట్టి చాలా తక్కువ సమయంలోనే కొట్టుకుపోతుంది.

దేశం, రాష్ట్రంలో నేల క్షీణత

ప్రస్తుతం దేశవ్యాప్తంగా నేల కోత, భూసార క్షీణత, ఎడారీకరణ వంటి సమస్యలు పెరుగుతున్నాయి. వీటి వల్ల వ్యవసాయ భూముల నాణ్యత తగ్గి పంటల ఉత్పాదకతపై ప్రభావం పడుతోంది. ఇస్రో విడుదల చేసిన Desertification and Land Degradation Atlas of India – 2021 ప్రకారం, 2018–19 సంవత్సరానికి సంబంధించి భారతదేశంలో సుమారు 97.85 మిలియన్ హెక్టార్ల భూమి, అంటే దేశ భౌగోళిక విస్తీర్ణంలో 29.77 శాతం భూక్షీణత లేదా ఎడారీకరణ ప్రభావానికి గురైంది. అదే కాలానికి తెలంగాణలో సుమారు 36.39 లక్షల హెక్టార్ల భూమి, అంటే రాష్ట్ర విస్తీర్ణంలో 31.68 శాతం భూభాగం భూక్షీణత ప్రభావంలో ఉన్నట్లు అట్లాస్ పేర్కొంది. ఈ గణాంకాలు మనకు ఒక విషయాన్ని స్పష్టం చేస్తున్నాయి. నేలను కాపాడుకోవడానికి ఇప్పటినుంచే తగిన చర్యలు తీసుకోవాలి. ఇక్కడ ఒక విషయం గుర్తుంచుకోవాలి. నేల కోత, భూక్షీణత, ఎడారీకరణ అనేవి వేర్వేరు సమస్యలు. వీటిని ఒకే విధంగా చూడకూడదు. ఒక్కో సమస్యకు ఒక్కో కారణం, ప్రభావం ఉంటుంది.

నేల ఎందుకు దెబ్బతింటోంది?

నేల ఆరోగ్యం తగ్గడానికి అనేక కారణాలు ఉన్నాయి. వాటిలో

- అడవులను నరికివేయడం వల్ల నేలపై రక్షణ పొర తగ్గిపోతుంది.
- ఒకే పంటను పదేపదే సాగు చేయడం వల్ల నేలలో పోషకాల సమతుల్యత దెబ్బతింటుంది.
- అవసరానికి మించి రసాయన ఎరువులు, పురుగుమందులు వాడటం వల్ల నేల ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావాలు పడవచ్చు.
- పంట అవశేషాలను కాల్చడం వల్ల నేలకు తిరిగి చేరాల్సిన సేంద్రియ పదార్థం నష్టపోతుంది.
- అధిక మేత వల్ల నేలపై మొక్కల కవచం తగ్గి నేల కోత పెరుగుతుంది.
- భారీ వర్షాల వల్ల సారవంతమైన పైమట్టి కొట్టుకుపోతుంది.
- సరైన నీటి యాజమాన్యం లేకపోవడం వల్ల కొన్ని ప్రాంతాల్లో నేలలో లవణాలు పేరుకుపోతాయి.
- భూగర్భ జలాలను అధికంగా వినియోగించడం వల్ల నేల, నీటి వనరులపై ఒత్తిడి పెరుగుతుంది. అందువల్ల నేల ఆరోగ్యాన్ని కాపాడాలంటే వ్యవసాయ పద్ధతుల్లో మార్పులు చేసుకోవాలి.

నేలను ఎలా కాపాడాలి?

నేల ఆరోగ్యాన్ని మెరుగుపరచడానికి రైతులు కొన్ని సులభమైన శాస్త్రీయ పద్ధతులను పాటించవచ్చు.

- **నేల పరీక్ష చేయించుకోవాలి:** ప్రతి రైతు తన పొలంలోని మట్టిని పరీక్ష చేయించుకోవాలి. నేలలో ఏ పోషకాలు ఎంత మొత్తంలో ఉన్నాయో తెలుసుకొని, దానికి అనుగుణంగా ఎరువులు వాడాలి.
- **సమతుల్య ఎరువుల వినియోగం:** అవసరానికి మించి యూరియా, డీఏపీ వంటి ఎరువులు వాడకూడదు. నేల పరీక్ష ఫలితాలు, పంట అవసరాలను బట్టి ఎరువులు వేయాలి.
- **సేంద్రియ ఎరువుల వాడకం:** పశువుల ఎరువు, కంపోస్టు, వర్మీ కంపోస్టు, పచ్చిరొట్ట ఎరువులు వాడటం వల్ల నేలలో సేంద్రియ పదార్థం పెరుగుతుంది. నేల నిర్మాణం, నీటిని నిల్వ చేసుకునే సామర్థ్యం మెరుగుపడతాయి.
- **పంట మార్పిడి:** ఒకే పంటను ప్రతిసారీ సాగు చేయకుండా పంట మార్పిడి పద్ధతిని పాటించాలి. వరి తర్వాత పప్పుధాన్యాలు వంటి పంటలను సాగు చేయడం వల్ల నేల ఆరోగ్యానికి మేలు జరుగుతుంది.
- **పంట అవశేషాలను కాల్చకూడదు:** పంట కోత తర్వాత మిగిలిన గడ్డి, ఇతర అవశేషాలను కాల్చకుండా మల్చింగ్ లేదా కంపోస్టు తయారీకి ఉపయోగించాలి.
- **నేల కోతను అరికట్టాలి:** పొలాల గట్లను బలోపేతం చేయడం, కాంటూర్ సాగు, మెట్ల వ్యవసాయం, చెక్‌డ్యామ్‌ల నిర్మాణం వంటి పద్ధతులతో వర్షపు నీటి వేగాన్ని తగ్గించి మట్టిని కాపాడుకోవచ్చు.
- **నీటిని పొదుపుగా వాడాలి:** బిందు సేద్యం, తుంపర సేద్యం వంటి పద్ధతులను పాటించడం వల్ల నీటి వినియోగం తగ్గుతుంది. నేలలో నీటి నిర్వహణ కూడా మెరుగుపడుతుంది.
- **సమగ్ర సస్యరక్షణ:** తెగుళ్లు, పురుగుల నివారణకు అవసరమైనప్పుడు మాత్రమే సిఫారసు చేసిన మోతాదులో పురుగుమందులు వాడాలి. జీవ నియంత్రణ పద్ధతులకు కూడా ప్రాధాన్యత ఇవ్వాలి.

రైతు పొలంలోకి శాస్త్రవిజ్ఞానం

నేల ఆరోగ్యాన్ని మెరుగుపరచడం, ఎరువులను సరైన పద్ధతిలో వాడేలా రైతులకు అవగాహన కల్పించడం, సుస్థిర వ్యవసాయాన్ని ప్రోత్సహించడం లక్ష్యంగా కేంద్ర వ్యవసాయ మరియు రైతు సంక్షేమ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో ఖేత్ బచావో అభియాన్ – రబీ 2026 కార్యక్రమాన్ని అక్టోబర్ 22 నుంచి నవంబర్ 30, 2026 వరకు నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమం ద్వారా రైతులకు నేల ఆరోగ్యం, సమతుల్య ఎరువుల వినియోగం, పంటల మార్పిడి, నీటి సంరక్షణ, పంట అవశేషాల నిర్వహణ, ప్రకృతి వ్యవసాయం వంటి అంశాలపై అవగాహన కల్పించనున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామాలు, మండలాలు, జిల్లాల స్థాయిలో రైతు సమావేశాలు, శిక్షణా కార్యక్రమాలు, క్షేత్రస్థాయి ప్రదర్శనలు నిర్వహించనున్నారు. వ్యవసాయ శాఖ అధికారులు, కృషి విజ్ఞాన కేంద్రాలు (కేవీకేలు), భారతీయ వ్యవసాయ పరిశోధనా మండలి (ఐసీఏఆర్) సంస్థలు, వ్యవసాయ విశ్వవిద్యాలయాలు కలిసి ఈ కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్తాయి.

ల్యాబ్ టు ల్యాండ్.. పరిశోధన రైతు పొలానికి చేరాలి!

ఈ కార్యక్రమంలో ముఖ్యమైన అంశం ల్యాబ్ టు ల్యాండ్. అంటే ప్రయోగశాలల్లో, పరిశోధనా కేంద్రాల్లో శాస్త్రవేత్తలు అభివృద్ధి చేసిన కొత్త పద్ధతులు, సాంకేతిక పరిజ్ఞానం రైతులకు చేరాలి. శాస్త్రవేత్తలు నేరుగా రైతుల పొలాలను సందర్శించి, అక్కడి నేల పరిస్థితులు, పంటల అవసరాలు, ఎరువుల వినియోగం, నీటి నిర్వహణ వంటి అంశాలపై సలహాలు ఇస్తారు. ఉదాహరణకు, ఒక రైతు పొలంలో నత్రజని తక్కువగా ఉండవచ్చు. మరో రైతు పొలంలో భాస్వరం లేదా పొటాషియం లోపం ఉండవచ్చు. ఇలాంటి పరిస్థితుల్లో అందరికీ ఒకే రకమైన ఎరువుల సిఫారసు చేయడం సరైన పద్ధతి కాదు. నేల పరీక్ష ఫలితాలను బట్టి ఆయా రైతులకు తగిన ఎరువుల మోతాదును సూచించాలి. ఇలా శాస్త్రవేత్తలు, వ్యవసాయ అధికారులు, రైతులు కలిసి పనిచేస్తే రైతుల సమస్యలకు సరైన పరిష్కారాలు లభిస్తాయి. పరిశోధనల్లో వచ్చిన ఫలితాలు కూడా రైతులకు ఉపయోగపడతాయి.

కార్యక్రమానికి తెలంగాణలో మరింత ప్రాధాన్యం

తెలంగాణలో నల్లరేగడి, ఎర్ర నేలలు, ఒండ్రు నేలలు వంటి వివిధ రకాల నేలలు ఉన్నాయి. ఒక్కో నేలలో పోషకాల స్థాయి, నీటిని నిల్వ చేసుకునే సామర్థ్యం వేర్వేరుగా ఉంటుంది. అందువల్ల ప్రతి ప్రాంతానికి ఒకే విధమైన వ్యవసాయ సలహాలు ఇవ్వడం కంటే, స్థానిక నేల పరిస్థితులను బట్టి సూచనలివ్వడం చాలా ముఖ్యం. తెలంగాణలోని రైతులకు నేల పరీక్షల ప్రాముఖ్యత, భూసార కార్డుల వినియోగం, సమతుల్య ఎరువుల యాజమాన్యం గురించి మరింత అవగాహన కల్పించాలి. ముఖ్యంగా వర్షాధార ప్రాంతాల్లో నేలలో తేమను నిల్వ ఉంచే పద్ధతులు, పంట అవశేషాల వినియోగం, పొలాల గట్ల నిర్వహణ, వర్షపు నీటి సంరక్షణపై దృష్టి పెట్టాలి. అలాగే పప్పుధాన్యాలు, నూనెగింజల సాగును ప్రోత్సహించడం ద్వారా పంటల వైవిధ్యాన్ని పెంచాలి. కృషి విజ్ఞాన కేంద్రాలు, వ్యవసాయ విశ్వవిద్యాలయాలు, వ్యవసాయ శాఖ అధికారులు గ్రామస్థాయిలో రైతులకు శిక్షణ ఇవ్వాలి.

నేల సంరక్షణ అందరి బాధ్యత

నేలను కాపాడటం ఒక్క రైతు బాధ్యత మాత్రమే కాదు. ప్రభుత్వం, శాస్త్రవేత్తలు, వ్యవసాయ అధికారులు, రైతు సంఘాలు, ప్రజలు అందరూ ఇందులో భాగస్వాములు కావాలి. ప్రభుత్వం నేల పరీక్షా ప్రయోగశాలలను బలోపేతం చేయాలి. రైతులకు అవసరమైన శిక్షణ, సాంకేతిక పరిజ్ఞానం అందించాలి. శాస్త్రవేత్తలు తమ పరిశోధనలను రైతులకు అర్థమయ్యే భాషలో వివరించాలి. రైతులు కూడా శాస్త్రీయ సూచనలను తమ పొలాల్లో అమలు చేయాలి. పాఠశాలలు, కళాశాలల్లో కూడా నేల ప్రాధాన్యత, నేల సంరక్షణపై అవగాహన కల్పించాలి. చిన్నప్పటి నుంచే పిల్లలకు మట్టిని కాపాడుకోవాల్సిన అవసరాన్ని తెలియజేయాలి.

నేల మనకు ప్రకృతి ఇచ్చిన విలువైన సంపద. అది ఒక్క తరానికి మాత్రమే చెందినది కాదు. భవిష్యత్ తరాలకు కూడా ఆరోగ్యమైన నేలను అందించాల్సిన బాధ్యత మనపై ఉంది. కాబట్టి ఖేత్ బచావో అభియాన్ – రబీ 2026ను కేవలం ఒక ప్రచార కార్యక్రమంగా కాకుండా, రైతులు నిరంతరం పాటించే మంచి వ్యవసాయ పద్ధతులకు నాందిగా మార్చాలి. ప్రయోగశాలలో పుట్టిన శాస్త్రీయ పరిజ్ఞానం రైతు పొలంలో ఉపయోగపడాలి. శాస్త్రవేత్తల సూచనలు రైతుల సమస్యలకు పరిష్కారాలు చూపాలి. ల్యాబ్ టు ల్యాండ్ ద్వారా విజ్ఞానం రైతు ముంగిటకు చేరాలి. ఖేత్ బచావో ద్వారా నేల ఆరోగ్యం, రైతు సంక్షేమం, దేశ ఆహార భద్రత మెరుగుపడాలి. మట్టిని కాపాడుకుందాం – మన భవిష్యత్తును నురక్షితంగా ఉంచుకుందాం!



సాయి కుమార్
రైతు విజ్ఞాన కేంద్రం కో ఆర్డినేటర్, వ్యవసాయ శాస్త్రవేత్త

ఉత్కంఠ పోరులో పాక్‌పై భారత్ విజయం

- సాఫ్ చాంపియన్‌షిప్‌లో శుభారంభం
- చిరకాల ప్రత్యర్థిపై 3–2తో గెలుపు



ఢాకా: డిఫెండింగ్ చాంపియన్ భారత్ సాఫ్ ఫుట్‌బాల్ చాంపియన్‌షిప్‌లో శుభారంభం చేసింది. చిరకాల ప్రత్యర్థి పాకిస్థాన్‌తో గురువారం జరిగిన గ్రూప్–బి మ్యాచ్‌లో 3–2 గోల్స్ తేడాతో విజయం సాధించింది. భారత యువ ఫార్వర్డ్ సుహైల్ అహ్మద్ భట్ రెండు గోల్స్‌తో జట్టు గెలుపులో కీలక పాత్ర పోషించాడు. మాంగ్లెన్‌తాంగ్ కిప్‌గెన్ మరో గోల్ సాధించాడు. తొలి అర్ధభాగం ముగిసేసరికి భారత్ 3–0తో తిరుగులేని ఆధిక్యంలో నిలిచింది. అయితే ఇంజ్యూరీ సమయంలో పాకిస్థాన్ రెండు గోల్స్ చేసి ఉత్కంఠ రేపినా, భారత విజయాన్ని అడ్డుకోలేకపోయింది. మ్యాచ్ ఆరంభంలో భారత్ ఆచితూచి ఆడింది. వెనుక నుంచి బంతిని ముందుకు తీసుకెళ్తూ మిడ్‌ఫీల్డ్‌లో ఆధిపత్యం సాధించేందుకు ప్రయత్నించింది. 12వ నిమిషంలో కిప్‌గెన్ అందించిన బంతిని భట్ గోల్‌గా మలిచినా, ఆఫ్‌సైడ్ కారణంగా రిఫరీ దాన్ని తిరస్కరించాడు. అయితే మరుసటి నిమిషంలోనే భట్ భారత్‌కు తొలి గోల్ అందించాడు. ఎడమ వైపు నుంచి మహమ్మద్ సుహైల్ ముందుకు దూసుకెళ్లి పెనాల్టీ ప్రాంతంలోకి అద్భుతంగా బంతిని పంపగా, భట్ దాన్ని గోల్‌పోస్ట్‌లోకి మళ్లించాడు. 19వ నిమిషంలో భారత్ ఆధిక్యాన్ని 2–0కు పెంచింది. అభిషేక్ సూర్యవంశీ అందించిన ఖచ్చితమైన పాస్‌ను అందుకున్న భట్.. పాక్ డిఫెన్స్‌ను ఛేదించి గోల్‌కీపర్ యూసుఫ్ బట్‌ను బోల్తా కొట్టించాడు. 31వ నిమిషంలో కిప్‌గెన్ మరో గోల్ సాధించడంతో భారత్ 3–0తో ముందంజ వేసింది.

పెనాల్టీ మిస్ చేసిన పాక్

భారత ఆటగాడు సూర్యవంశీ.. హయ్యాన్ ఖట్టక్‌ను పెనాల్టీ ఏరియాలో కిందపడేయడంతో పాకిస్థాన్‌కు పెనాల్టీ లభించింది. అయితే షయాక్ దోస్త్ కొట్టిన షాట్ క్రాస్‌బార్ మీదుగా వెళ్లడంతో ఆ జట్టుకు గోల్ దక్కలేదు. తొలి అర్ధభాగం ముగిసే ముందు భట్ హ్యాట్రిక్ సాధించే అవకాశం వచ్చినా, అతడి ఎడమకాలితో కొట్టిన షాట్ లక్ష్యానికి కొద్దిగా దూరంగా వెళ్లింది. రెండో అర్ధభాగంలోనూ భారత్ ఆధిపత్యం కొనసాగించింది. అడిసన్ సింగ్ థోక్‌చోమ్ చేసిన ప్రయత్నాన్ని పాక్ గోల్‌కీపర్ అడ్డుకున్నాడు. కిప్‌గెన్, ఫరూఖ్ కూడా గోల్స్ కోసం ప్రయత్నించినా ఫలితం లేకపోయింది. మరోవైపు పాక్ రక్షణను ఛేదించి ఆధిక్యాన్ని పెంచడంలో భారత జట్టు విఫలమైంది.

చివర్లో దాయాది పోరాటం

మ్యాచ్ ముగింపు సమయంలో పాకిస్థాన్ అనూహ్యంగా పుంజుకుంది. 91వ నిమిషంలో జునైద్ షా ఎడమ వైపు నుంచి పంపిన క్రాస్‌ను నజీబ్ ఉల్లా హెడర్‌తో గోల్‌గా మలిచాడు. మరో మూడు నిమిషాలకే మెక్‌కీల్ అబ్దుల్లా కుడివైపు నుంచి అందించిన బంతిని అలంగీర్ ఖూజీ అద్భుతంగా నియంత్రించి, విన్యాసాత్మక షాట్‌తో గోల్ సాధించాడు. దీంతో స్కోరు 3–2కు చేరింది. అయితే మిగిలిన సమయంలో పాక్‌కు మరో గోల్ చేసే అవకాశం ఇవ్వకుండా భారత్ విజయాన్ని ఖాయం చేసుకుంది.

ద్వితీయ శ్రేణి జట్టుతో బరిలోకి

ఈ టోర్నీలో భారత్ అండర్–23 కోచ్ నౌషాద్ మూసా నేతృత్వంలో ద్వితీయ శ్రేణి జట్టుతో బరిలోకి దిగింది. నవంబరు 12, 15 తేదీల్లో న్యూజిలాండ్‌తో జరగనున్న రెండు అంతర్జాతీయ స్నేహపూర్వక మ్యాచ్‌ల కోసం ప్రధాన జట్టు సిద్ధమవుతోంది. ఫిఫా అంతర్జాతీయ మ్యాచ్‌ల విండో పరిధిలో ఈ పోటీ లేకపోవడంతో ఐఎస్ఎల్ క్లబ్‌లు తమ ఆటగాళ్లను ఇంకా విడుదల చేయలేదు. అందుబాటులో ఉన్న 17 మంది ఆటగాళ్లతోనే భారత్ తొలి మ్యాచ్ ఆడింది. నవంబరు 11న మాల్దీవులతో జరిగే తదుపరి మ్యాచ్‌కు ఐఎస్ఎల్ ఆటగాళ్లు అందుబాటులోకి వచ్చే అవకాశం ఉంది. అప్పుడు జట్టు బలం 28 మందికి పెరగనుంది.



ఆసియా హాకీలో 'హ్యాట్రిక్'!

- వరుసగా మూడోసారి చాంపియన్‌గా భారత్
- ఫైనల్‌లో జపాన్ చిత్తు.. 4–1 తేడాతో విజయం
- ఓవరాల్‌గా ఆరోసారి టైటిల్


మొహాలీ: ఆసియా హాకీలో భారత పురుషుల జట్టు తన తిరుగులేని ఆధిపత్యాన్ని మరోసారి నిరూపించింది. ఆసియా చాంపియన్స్ ట్రోఫీ ఫైనల్లో జపాన్‌పై అద్భుత విజయం సాధించి టైటిల్‌ను నిలబెట్టుకుంది. గురువారం జరిగిన తుదిపోరులో భారత్ 4–1 గోల్స్ తేడాతో జపాన్‌ను ఓడించింది. దీంతో వరుసగా మూడోసారి ఈ టోర్నీలో విజేతగా నిలిచి హ్యాట్రిక్ టైటిళ్లను ఖాతాలో వేసుకుంది. ట్రోఫీని ఆరోసారి సొంతం చేసుకుంది.

ఆరంభంలో జపాన్ ఆధిక్యం

భారీ అంచనాలతో ఫైనల్ బరిలోకి దిగిన భారత్‌కు జపాన్ ఆరంభంలోనే గట్టి షాక్ ఇచ్చింది. మ్యాచ్ ప్రారంభమైన మూడో నిమిషంలోనే కజుమాసా మత్సుమోటో టోమాహాక్ షాట్‌తో అద్భుత గోల్ సాధించి జపాన్‌కు 1–0 ఆధిక్యాన్ని అందించాడు. దీంతో భారత ఆటగాళ్లు ఎదురుదాడికి దిగారు. ప్రత్యర్థి గోల్‌పోస్ట్‌పై ఒత్తిడి పెంచుతూ పలు అవకాశాలు సృష్టించినా తొలి అర్ధభాగంలో స్కోరు చేయలేకపోయారు. మరోవైపు 20వ నిమిషంలో జపాన్‌కు వరుసగా రెండు పెనాల్టీ కార్నర్లు లభించినా భారత డిఫెన్స్ వాటిని సమర్థంగా నిలువరించింది.

విరామం తర్వాత భారత్ జోరు

తొలి అర్ధభాగంలో ఒక్క గోల్ కూడా చేయలేక 0–1తో వెనుకబడిన భారత్.. రెండో అర్ధభాగంలో ఆట తీరును పూర్తిగా మార్చేసింది. 33వ నిమిషంలో లభించిన తొలి పెనాల్టీ కార్నర్‌ను కెప్టెన్ హర్మన్‌ప్రీత్ సింగ్ గోల్‌గా మలచలేకపోయాడు. 39వ నిమిషంలో జపాన్‌కు లభించిన పెనాల్టీ కార్నర్‌ను భారత రక్షణ శ్రేణి అడ్డుకుంది. అయితే 42వ నిమిషంలో భారత శ్రమ ఫలించింది. వరుసగా లభించిన రెండు పెనాల్టీ కార్నర్లలో ఆదిత్య అర్జున్ లలాగే అందించిన బంతిని రీబౌండ్ ద్వారా అందుకున్న షిలానంద్ లక్రా చక్కటి గోల్‌తో స్కోరును 1–1తో సమం చేశాడు. ఈ గోల్‌తో భారత శిబిరంలో ఉత్సాహం రెట్టింపైంది. మరో ఆరు నిమిషాలకే హార్దిక్ సింగ్ అందించిన అద్భుత పాస్‌ను దిల్‌ప్రీత్ సింగ్ రివర్స్ హిట్‌తో గోల్‌పోస్ట్‌లోకి పంపించాడు. దీంతో భారత్ 2–1 ఆధిక్యంలోకి దూసుకెళ్లింది. ఆధిక్యంలోకి వచ్చిన భారత జట్టు ప్రత్యర్థికి ఏమాత్రం అవకాశం ఇవ్వకుండా దూకుడు కొనసాగించింది. 53వ నిమిషంలో లభించిన పెనాల్టీ కార్నర్‌ను జుగ్‌రాజ్ సింగ్ సద్వినియోగం చేసుకుని గోల్ సాధించాడు. దీంతో భారత్ ఆధిక్యం 3–1కు చేరింది. ఆ మరుసటి నిమిషంలోనే మరో గోల్ నమోదైంది. దీంతో స్కోరు 4–1కు చేరింది. కేవలం నాలుగు నిమిషాల వ్యవధిలోనే భారత్ రెండు గోల్స్ సాధించి విజయం సాధించింది.



మొబైల్ ఫోన్లు నేరుగా ఉపగ్రహాలతో అనుసంధానమయ్యే సేవలకు ట్రాయ్ ప్రాధాన్యం ఇచ్చింది. ఇందుకోసం ఎల్–బ్యాండ్, ఎస్–బ్యాండ్ స్పెక్ట్రమ్‌లను వినియోగించేందుకు అనుమతించాలని సూచించింది. టెలికాం ఆపరేటర్లు ఉపగ్ర హ నెట్‌వర్క్ సామర్థ్యాన్ని కొనుగోలు చేసి తమ వినియోగ దారులకు ఈ సేవలను అందించవచ్చు. భవిష్యత్తులో భార త్‌లో విక్రయించే స్మార్ట్‌ఫోన్లలో ఉపగ్రహ కమ్యూనికేషన్‌కు అవసరమైన మాడ్యూళ్లను పొందుపరిచేలా తయారీ సంస్థల ను ప్రోత్సహించాలని ప్రభుత్వానికి సూచించింది.

భూమిపై మొబైల్ సేవలకు ఉపయోగించే ఐఎంటీ స్పెక్ట్రమ్ ద్వారా కూడా శాటిలైట్–టు–ఫోన్ సేవలను అందించేందు కు అనుమతించాలని ట్రాయ్ పేర్కొంది. 2027లో జరగ నున్న ప్రపంచ రేడియో కమ్యూనికేషన్ సదస్సు (డబ్ల్యూ ఆర్‌సీ) నిర్ణయాల కోసం వేచి చూడాల్సిన అవసరం లేదని అభిప్రాయపడింది. అయితే ఇప్పటికే ఉన్న సేవలకు ఎలాం టి హానికరమైన అంతరాయం కలిగించకూడదనే షరతు విధించింది.

ఇక శాటిలైట్ నెట్‌వర్క్

- ఉపగ్రహం నుంచి నేరుగా స్మార్ట్‌ఫోన్‌కు సేవలు
- కేంద్ర ప్రభుత్వానికి ట్రాయ్ సిఫార్సులు
- టెలికాం సంస్థలతో భాగస్వామ్యానికి అవకాశం

ప్రజానావ, ప్రత్యేక ప్రతినిధి:

దేశంలో శాటిలైట్ కమ్యూనికేషన్ రంగాన్ని మరింత విస్త రించేందుకు టెలికాం నియంత్రణ సంస్థ (ట్రాయ్) కీలక ప్రతిపాదనలు చేసింది. ఉపగ్రహ నెట్‌వర్క్ సేవలందించే సంస్థలకు ప్రత్యేక అనుమతి విభాగాన్ని ఏర్పాటు చేయాలని కేంద్ర ప్రభుత్వానికి సిఫార్సు చేసింది. ఈ సంస్థలు సొంతం గా నెట్‌వర్క్ సామర్థ్యాన్ని అభివృద్ధి చేసి టెలికాం ఆపరేట ర్లకు, ఇతర అర్హత కలిగిన సేవా సంస్థలకు విక్రయించవ చ్చు. అయితే వినియోగదారులకు నేరుగా సేవలందించేం దుకు వీలుండదు. మరోవైపు మొబైల్ ఫోన్లను నేరుగా ఉప గ్రహాలకు అనుసంధానించే (డైరెక్ట్ టు డివైజ్–డీ2డీ) సేవల కు కూడా ట్రాయ్ మద్దతు తెలిపింది. ఈ ప్రతిపాదనలు అమల్లోకి వస్తే దేశంలో శాటిలైట్ కమ్యూనికేషన్ రంగంలో కొత్త వ్యాపార అవకాశాలు అందుబాటులోకి రానున్నాయి.

ప్రత్యేక అనుమతి విభాగం

శాటిలైట్ కమ్యూనికేషన్ నెట్‌వర్క్ ప్రొవైడర్ (ఎన్‌సీఎన్) పేరుతో ప్రత్యేక అనుమతి విభాగాన్ని ఏర్పాటు చేయాలని ట్రాయ్ సూచించింది. ఈ విభాగం కింద అనుమతి పొంది న సంస్థలు శాటిలైట్ కమ్యూనికేషన్ నెట్‌వర్క్ యాజ్ ఏ సర్వీస్ (ఎన్‌సీఎన్‌ఏఏస్) విధానంలో నెట్‌వర్క్ సామ ర్థ్యాన్ని ఇతర అర్హత కలిగిన సేవా సంస్థలకు అందించవ చ్చు. దేశవ్యాప్తంగా సేవలందించేందుకు గరిష్ఠంగా 20 ఏళ్లపాటు అనుమతి ఇవ్వాలని, ఆ తర్వాత మరో 20 ఏళ్ల వరకు పొడిగించే అవకాశం కల్పించాలని సిఫార్సు చేసింది. ఇప్పటికే యూనిఫైడ్ సర్వీస్, యాక్సెస్, ఇంటర్నెట్, లాంగ్ డిస్టెన్స్, వీఎస్‌ఏటీ, జీఎంపీసీఎస్ తదితర లైసెన్సులు కలిగి న సంస్థలు కూడా నిబంధనలు పాటిస్తే ఈ సేవలను అందించవచ్చు.

నేరుగా ఫోన్‌కు ఉపగ్రహ సేవలు

మొబైల్ ఫోన్లు నేరుగా ఉపగ్రహాలతో అనుసంధానమయ్యే సేవలకు ట్రాయ్ ప్రాధాన్యం ఇచ్చింది. ఇందుకోసం ఎల్–బ్యాండ్, ఎస్–బ్యాండ్ స్పెక్ట్రమ్‌లను వినియోగించేందుకు అనుమతించాలని సూచించింది. టెలికాం ఆపరేటర్లు ఉపగ్ర హ నెట్‌వర్క్ సామర్థ్యాన్ని కొనుగోలు చేసి తమ వినియోగ దారులకు ఈ సేవలను అందించవచ్చు. భవిష్యత్తులో భార త్‌లో విక్రయించే స్మార్ట్‌ఫోన్లలో ఉపగ్రహ కమ్యూనికేషన్‌కు అవసరమైన మాడ్యూళ్లను పొందుపరిచేలా తయారీ సంస్థల ను ప్రోత్సహించాలని ప్రభుత్వానికి సూచించింది.

2027 నిర్ణయం కోసం ఎదురుచూడొద్దు

భూమిపై మొబైల్ సేవలకు ఉపయోగించే ఐఎంటీ స్పెక్ట్రమ్ ద్వారా కూడా శాటిలైట్–టు–ఫోన్ సేవలను అందించేందు కు అనుమతించాలని ట్రాయ్ పేర్కొంది. 2027లో జరగ నున్న ప్రపంచ రేడియో కమ్యూనికేషన్ సదస్సు (డబ్ల్యూ ఆర్‌సీ) నిర్ణయాల కోసం వేచి చూడాల్సిన అవసరం లేదని అభిప్రాయపడింది. అయితే ఇప్పటికే ఉన్న సేవలకు ఎలాం టి హానికరమైన అంతరాయం కలిగించకూడదనే షరతు విధించింది. అంతర్జాతీయ సదస్సు అనంతరం ప్రభుత్వం తీసుకునే నిర్ణయాలు ఈ సేవలకు కూడా వర్తిస్తాయి. ఈ సేవలకు సంబంధించి 600, 700, 800, 900, 1800, 2100 మెగాహెర్ట్జ్ బ్యాండ్లను వినియోగించుకోవచ్చని సూ చించింది. అయితే దేశంలోని మొత్తం 22 టెలికాం సర్కిళ్ల లో సంబంధిత ఐఎంటీ స్పెక్ట్రమ్ కలిగిన ఒకటి లేదా అంతకంటే ఎక్కువ యాక్సెస్ సర్వీస్ ప్రొవైడర్లు అంగీకరిం చాల్సి ఉంటుంది. ఇప్పటికే ఉన్న నెట్‌వర్క్ సేవలకు అంత రాయం కలగకుండా సిగ్నల్ బలంపై పరిమితులు విధించా లని కూడా పేర్కొంది.



ఆదాయంపై 8 శాతం ఫీజు

ఎస్‌సీఎన్ సంస్థలకు సర్దుబాటు చేసిన స్థూల ఆదాయం (ఏజీఆర్)లో 8 శాతాన్ని అనుమతి రుసుముగా విధించాల ని ట్రాయ్ సిఫార్సు చేసింది. కనీస రుసుము ఉండకూడదని తెలిపింది. స్పెక్ట్రమ్ వినియోగ ఛార్జీలు కూడా ఏజీఆర్ ఆధా రంగా ఉండాలని, ఒక్కో మెగాహెర్ట్జ్‌కు ఏడాదికి కనీసం రూ.3,500 వసూలు చేయాలని సూచించింది. నాన్ జియో స్టేషనరీ ఫిక్స్‌డ్ శాటిలైట్ సేవలకు పట్టణ, గ్రామీణ ప్రాం తాల ఆధారంగా ఛార్జీల్లో వ్యత్యాసం ఉండాలని పేర్కొంది. డీ2డీ సేవల కోసం తమ ఐఎంటీ స్పెక్ట్రమ్‌ను వినియోగించే టెలికాం సంస్థలపై అదనపు స్పెక్ట్రమ్ ఛార్జీలు విధించకూ డదని స్పష్టం చేసింది.


ఐదేళ్లపాటు స్పెక్ట్రమ్ కేటాయింపు

ఫీడర్ లింకుల కోసం ఫిక్స్‌డ్ శాటిలైట్ సర్వీస్ (ఎఫ్ఎస్ఎస్) స్పెక్ట్రమ్, యూజర్ లింకుల కోసం ఎఫ్ఎస్ఎస్, మొబైల్ శాటిలైట్ సర్వీస్ (ఎంఎస్ఎస్) స్పెక్ట్రమ్‌లను కేటాయించా లని సూచించింది. ఫీడర్ లింక్ స్పెక్ట్రమ్‌ను పరిపాలనాపరం గా కేటాయించవచ్చు. యూజర్ లింకుల విషయంలో భాగ స్వామ్య సంస్థకు చట్టంలోని నిబంధనల ప్రకారం సేవలం దించే అర్హత ఉండాలి. స్పెక్ట్రమ్‌ను ఐదేళ్లపాటు కేటాయించి, మరో రెండేళ్లు పొడిగించే అవకాశం కల్పించాలని పేర్కొం ది. విధానం ప్రకటించిన తేదీ నుంచి ఐదేళ్లపాటు ఛార్జీలు, నిబంధనలు అమల్లో ఉండాలని తెలిపింది.

నెట్‌వర్క్ ఒకటి.. సేవలు మరొకటివి

ఈ ప్రతిపాదనలను టెలికమ్యూనికేషన్స్ శాఖ (డీఓటీ) ఆమోదిస్తే శాటిలైట్ రంగంలో నెట్‌వర్క్, సేవల విభాగాలు వేరుపడతాయి. జియో, ఎయిర్‌టెల్, వొడాఫోన్ ఐడియా వంటి టెలికాం సంస్థలు శాటిలైట్ నెట్‌వర్క్ సామర్థ్యాన్ని కొనుగోలు చేసి వినియోగదారులకు సేవలు అందించవచ్చు. శాటిలైట్ నెట్‌వర్క్ సంస్థలు మాత్రం మౌలిక సదుపాయాల అభివృద్ధి, నెట్‌వర్క్ సామర్థ్యం సరఫరాకే పరిమితం కావాల్సి ఉంటుంది. ప్రవేశ రుసుము రూ.37.5 లక్షలు, ప్రారంభ బ్యాంకు గ్యారెంటీ రూ.45 లక్షలు, కనీస ఈక్విటీ, నెట్‌వర్త్ చెరో రూ.60 లక్షలుగా ఉండాలని ట్రాయ్ ప్రతిపాదించింది. దరఖాస్తు రుసుము రూ.10 వేలు. ఈ సిఫార్సులపై కేంద్ర ప్రభుత్వం తుది నిర్ణయం తీసుకోవాల్సి ఉంది.







100 శాతం ఛార్జింగ్ కాగానే..

ఛార్జర్ ఔట్!

- స్మార్ట్ ఛార్జింగ్‌లో సరికొత్త టెక్నాలజీ

స్మార్ట్‌ఫోన్ వినియోగం పెరుగుతున్న కొద్దీ ఛార్జింగ్ విషయంలోనూ కొత్త సమస్యలు ఎదురవుతున్నాయి. ఫోన్ పూర్తిగా ఛార్జింగ్ అయిన తర్వాత కూడా చాలామంది ఛార్జర్‌ను ప్లగ్‌లోనే ఉంచుతుంటారు. దీనివల్ల ఫోన్ వేడెక్కుతుందా? బ్యాటరీ సామర్థ్యం తగ్గుతుందా? అనే సందేహాలు వినియోగదారులను వెంటాడుతుంటాయి. ఈ సమస్యకు వినూత్న పరిష్కారాన్ని చూపిస్తూ చైనాకు చెందిన కువాజి యా సంస్థ సరికొత్త ఆటో ఎజెక్ట్ ఛార్జర్‌ను రూపొందిం చింది. బ్యాటరీ నిండగానే ఫోన్ నుంచి ఛార్జర్ కనెక్టర్ దానంతట అదే బయటకు వచ్చేలా దీనిని అభివృద్ధి చే సింది. సాధారణ ఛార్జర్ల మాదిరిగా కాకుండా ఈ పరిక రం ప్రత్యేకమైన విధానంలో పనిచేస్తుంది. స్మార్ట్ ఫోన్ బ్యాటరీ 100 శాతం ఛార్జింగ్ కాగానే ఛార్జర్ లోని వ్యవస్థ స్పందించి కనెక్టర్‌ను ఫోన్ ఛార్జింగ్ పోర్ట్ నుంచి బయటకు పంపుతుంది. దీంతో విద్యుత్ సరఫరా నిలిచిపోతుంది. ఛార్జింగ్ పూర్తయిన తర్వాత వినియోగదారులు స్వయంగా ఛార్జర్‌ను తొలగించాల్సిన అవసరం ఉండదు.



స్ప్రింగ్, ఎలక్ట్రోమాగ్నెట్‌తో పనిచేస్తుంది..

ఈ ఛార్జర్‌లో స్ప్రింగ్, ఎలక్ట్రోమాగ్నెట్ ఆధారంగా పనిచేసే ప్రత్యేక యంత్రాంగాన్ని ఏర్పాటు చేశారు. ఫోన్ బ్యాటరీ ఛార్జింగ్ స్థాయిని గుర్తించే వ్యవస్థ.. పూర్తిస్థాయి ఛార్జింగ్ కాగానే ఈ మెకానిజాన్ని క్రియాశీలం చేస్తుంది. దీంతో కనెక్టర్ ఆటోమేటిక్‌గా బయటకు వస్తుంది. ఈ వినూత్న సాంకేతికతకు సంబంధించిన వీడియోలు ప్రస్తు తం సోషల్ మీడియాలో వైరల్‌గా మారడంతో టెక్ ప్రియుల దృష్టిని ఆకర్షిస్తోంది. ఈ వినూత్న ఛార్జర్‌లో స్ప్రింగ్, ఎలక్ట్రోమాగ్నెట్ ఆధారిత ప్రత్యేక మెకానిజం ఉంటుంది. ఫోన్ బ్యాటరీ ఛార్జింగ్ స్థాయిని గుర్తించిన తర్వాత, 100 శాతం ఛార్జింగ్ పూర్తికాగానే ఈ వ్యవస్థ పనిచేస్తుంది. వెంటనే ఛార్జర్ కనెక్టర్ ఫోన్ నుంచి బయటకు వస్తుంది. ఫలితంగా విద్యుత్ సరఫరా నిలిచిపోతుంది. ఈ టెక్నాలజీకి సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలోనూ చర్చనీయాంశంగా మారాయి.



మెరుగైన వైద్య సేవలు అందించాలి: డీఎంహెచ్‌వో

ప్రజానావ, సిరిసిల్ల: రాజన్న సిరిసిల్ల జిల్లాలో హైరిస్క్ గర్భిణులను ముందస్తుగా గుర్తించి, వారికి అవసరమైన వైద్య పరీక్షలు నిర్వహించి, సరైన చికిత్స అందించేందుకు ప్రతి ఏఎన్ఎం ప్రత్యేక శ్రద్ధ వహించాలని రాజన్న సిరిసిల్ల జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఏంజెలా ఆల్ఫ్రెడ్ సూచించారు. జిల్లాలోని ఏఎన్ఎంలందరికీ హైరిస్క్ గర్భిణుల గుర్తింపు, నమోదు, పర్యవేక్షణ, చికిత్స మరియు తదుపరి వైద్య సేవలపై నిర్వహించిన శిక్షణ కార్యక్రమా నికి ఆమె అధ్యక్షత వహించారు. గర్భిణుల ఆరోగ్య పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ, రక్తహీనత, అధిక రక్తపోటు, మధుమేహం తదితర సమస్యలతో బాధపడుతున్న గర్భిణులను ముందుగానే గుర్తించాలని తెలిపారు.హైరిస్క్ గర్భిణులను సంబంధిత వైద్యాధికారుల పర్యవేక్ష ణలో ఉంచి, అవసరమైన పరీక్షలు, చికిత్సలు సకాలంలో అందేలా చూడాలని సూచించారు. గర్భిణులందరికీ నిర్ణీత సమయంలో ఏఎన్సీ పరీక్షలు నిర్వహించి, ఐరన్, ఫోలిక్ యాసిడ్ మాత్రల వినియోగంపై అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. ఈ శిక్షణ కార్యక్రమంలో డిప్యూటీ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి మరియు మాతా శిశు ఆరోగ్య కార్యక్రమ అధికారి డాక్టర్ నాగేందర్ బాబు హైరిస్క్ గర్భిణుల గుర్తింపు, ప్రమాదకర పరిస్థితుల అంచనా, రిఫరల్ విధానం, చికిత్స మరియు నిరంతర పర్యవేక్షణపై ఏఎన్ఎంలకు శిక్షణ అందించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎన్‌సీడీ కార్యక్రమ అధికారి డాక్టర్ రామకృష్ణ, జిల్లా ఇమ్యునైజేషన్ కార్యక్రమ అధికారి డాక్టర్ సంపత్, ఏఎన్ఎంలు, ఇతర ఆరోగ్య సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

డిమాండ్ల సాధనకు మున్సిపల్ కార్మికుల సమ్మె



ప్రజానావ, సిరిసిల్ల : తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సిరిసిల్ల మున్సిపల్ కార్మికులు విధులు బహిష్కరించి గురువారం మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నా చేపట్టారు. కమిషనర్‌తో జరిగిన చర్చల్లో స్పష్టత రాకపోవడంతో సమ్మె కొన సాగించాలని నిర్ణయించినట్లు సీఐటీయూ జిల్లా కార్యదర్శి కోడం రమణ తెలిపారు. సమస్యలను త్వరలో పరిష్కరిస్తామని, స మ్మె విరమించాలని కమిషనర్ కోరినా కార్మిక నాయకులు అంగీకరించలేదు. పెండింగ్ పీఎఫ్ బకాయిలు చెల్లించాలని, ఖాళీ పోస్టులను భర్తీ చేయాలని, రక్షణ పరికరాలు, ఈఎస్ఐ, బీమా సౌకర్యాలు కల్పించాలని, ప్రతి నెల ఐదో తేదీలోపు వేతనాలు చెల్లించాలని కార్మికులు డిమాండ్ చేశారు. శుక్రవారం జిల్లా కలెక్టర్‌ను కలిసి సమస్యలను వివరిస్తామని కోడం రమణ వెల్లడించారు. ధర్నాలో సీఐటీయూ నాయకులు, మున్సిపల్ కార్మికులు పాల్గొన్నారు.

మానసిక సమస్యలను నిర్లక్ష్యం చేయొద్దు

- మనోవికాస సదస్సులో సైకాలజిస్ట్ పున్నం చందర్ పిలుపు



ప్రజానావ, సిరిసిల్ల: ప్రతి ఒక్కరూ శారీర క ఆరోగ్యంతో పాటు మానసిక ఆరోగ్యా నికి కూడా సమాన ప్రాధాన్యత ఇవ్వాలని మనోవికాస సదస్సులో సైకాలజిస్ట్ పున్నం చందర్ పిలుపు నిచ్చారు. గురువారం మైండ్ కేర్ అండ్ కౌన్సెలింగ్ సెంటర్, ప్రభుత్వ సాధారణ వైద్యశాల ఆధ్వ ర్యంలో తంగళ్ళపల్లి మండలం ఇందిర మ్మ కాలనీలోని స్థానిక పద్మశాలి సంఘం లో మనోవికాస సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ సైకాలజిస్ట్ పున్నంచందర్ కనుకుంట్ల పాల్గొని మానసిక ఆరోగ్యంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పున్నంచందర్ మాట్లా డుతూ మానసిక సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా ప్రారంభ దశలోనే గుర్తించి తగిన కౌన్సెలిం గ్, చికిత్స తీసుకోవాలని తెలిపారు. ఒత్తిడిని తగ్గించుకోవడానికి మద్యపానాన్ని ఆశ్రయించడం సరైన పద్ధతి కాదని, వ్యసనానికి గురైన వారు నిపుణుల సహాయంతో చికిత్స తీసుకోవాలని సూచించారు. ఆత్మహత్య ఆలోచనలు కలిగిన వ్యక్తులను ఒంటరిగా వదిలేయకుండా వారితో మాట్లాడి, ధైర్యం చెప్పి, వెంటనే నిపుణుల సహాయం అందించాలని కోరారు. కమ్యూనిటీ ఫెసిలిటేటర్ వేముల మార్కండేయులు మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రతి ఒక్కరు త్రిష్ణ, నేతన్న భీమా పథకాలలో పేర్లు నమోదు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గడ్డం రచన, పద్మశాలి సంఘం అధ్యక్షుడు బల్ల లక్ష్మీ పతి, కార్యదర్శి మాదాసు సత్యనారాయణ, గౌడ రాజమహేందర్, మాసం రాజేందర్, భోగ రంగయ్య, జెల్ల సదానందం, కొండి సంపత్, చింతకింది శ్రీకాంత్, ఆకేన శ్రీనివాస్, వేముల రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



భక్తి భావంతో అన్నదాన కార్యక్రమం

ప్రజానావ, వేములవాడ: రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ టౌన్ లో శ్రీ అయ్యప్ప స్వామి జన్మ నక్షత్రాన్ని పురస్కరించుకుని అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. వేములవాడ అయ్యప్పస్వామి అన్నదాన చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వేములవాడ రాజరాజేశ్వరస్వామి ఆలయం ముందు భక్తుల కోసం అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అయ్యప్ప స్వామి భక్తులు,రాజన్న దర్శనానికి వచ్చిన భక్తులు అన్నప్రసాదాన్ని స్వీకరించారు.భక్తి భావంతో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించిన ట్రస్ట్ సభ్యులను పలువురు అభినందించారు.

విద్యార్థులకు స్పోర్ట్స్ దుస్తుల పంపిణీ

ప్రజానావ, కోనరావుపేట: రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం మరిమడ్ల ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు బీజేపీ వేములవాడ నియోజకవర్గ ఇన్‌చార్జి, రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ చెన్నమనేని వికాస్ రావు, డాక్టర్ దీపా తమ సొంత నిధులతో స్పోర్ట్స్ దుస్తులు పంపిణీ చేశారు. పేద విద్యార్థుల విద్యాభివృద్ధికి తమ సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని వికాస్ రావు తెలిపారు. అనంతరం బీజేపీ మండల అధ్యక్షుడు మిర్యాల్కర్ బాలాజీ ఆధ్వర్యంలో వివిధ గ్రామాలకు చెందిన 150 మందికి పైగా యువత బీజేపీలో చేరగా, వికాస్ రావు వారికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్, సర్పంచ్ కోలా స్వాతి, జిల్లా నాయకులు గోపాడి సురేందర్ రావు, గొట్టె రామచంద్రం, సిరికొండ శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ కోనేటి రేణుక, కుమ్మరి దిలీప్ కుమార్, బొల్లం శ్రీనివాస్, తోట్ల వినోద్, బూత్ అధ్యక్షులు అనోక్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

పాత బస్టాండ్‌లో అక్రమ దుకాణాల తొలగింపు

ప్రజానావ, సిరిసిల్ల : సిరిసిల్ల పాత బస్టాండ్‌లో ట్రాఫిక్‌కు, ప్రజల రాకపోకలకు ఇబ్బందులు కలిగిస్తున్న అనధికార దుకాణాలు, తోపుడుబండ్లను మున్సిపల్ అధికారులు గురువారం తొలగించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ చక్రపాణి ఆదేశాలతో కెప్టెన్ రఘునందన్ రావు విగ్రహం పరిసరాల్లో ఈ చర్యలు చేపట్టారు. రోడ్లపై వ్యాపారాలు నిర్వహించకుండా, చిరు వ్యాపారులు మున్సిపల్ మార్కెట్, రైతుబజార్‌లో వ్యాపారాలు చేసుకోవాలని చైర్‌పర్సన్ సూచించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ ఖాదీర్ పాషా, కౌన్సిలర్లు, అధికారులు పాల్గొన్నారు.




ట్రేడ్ లైసెన్స్ ఫీజుల ఎగవేతపై విచారణ చేపట్టాలి

- దుకాణాల కొలతల ఆధారంగా పన్నులు విధించాలి
- నిబంధనలు ఉల్లంఘించిన షాపుల యజమానులపై చర్యలు తీసుకోవాలి
- మున్సిపల్ కమిషనర్‌కు ఫిర్యాదు చేసిన 30వ వార్డు కౌన్సిలర్ చందా రాజు

ప్రజానావ, జమ్మికుంట: జమ్మికుంట మున్సిపాలిటీ ప రిధిలో ట్రేడ్ లైసెన్స్ ఫీజుల చెల్లింపులో అక్రమాలు జరుగుతున్నాయని, ప్రభుత్వ ఆదాయానికి గండిపడుతు న్న దుకాణాలపై సమగ్ర విచారణ చేపట్టి చర్యలు తీసు కోవాలని 30వ వార్డు కౌన్సిలర్ చందా రాజు డిమాండ్ చేశారు. ఈ మేరకు ఈ నెల 2వ తేదీన మున్సిపల్ కమి షనర్‌కు ఫిర్యాదు చేసినట్లు ఆయన వెల్లడించారు. పట్ట ణంలోని పలు దుకాణాల యజమానులు వాస్తవ కొలత లకు అనుగుణంగా లైసెన్స్ రుసుములు చెల్లించకుండా తప్పుడు సెల్ఫ్ డిక్లరేషన్ పత్రాలు సమర్పిస్తూ మున్సిపాలి టీ ఆదాయానికి నష్టం కలిగిస్తున్నారని రాజు ఆరోపించా రు. ఈ కారణంగా గత కొన్నేళ్లుగా మున్సిపాలిటీకి లక్ష లాది రూపాయల ఆదాయం కోల్పోయే పరిస్థితి ఏర్పడిం దన్నారు. ముఖ్యంగా 30వ వార్డు పరిధిలోని దుకాణ స ముదాయాల కొలతలను క్షేత్రస్థాయిలో పరిశీలించి, నిబంధనల ప్రకారం పన్నులు, పెనాల్టీలు వసూలు చే యాలని కమిషనర్‌ను కోరినట్లు తెలిపారు. అదేవిధంగా ట్రేడ్ లైసెన్సులు తీసుకోకుండానే వ్యాపారాలు నిర్వహి స్తున్న దుకాణాలను గుర్తించి చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ వ్యవహారంలో కొంతమంది స్థానిక రా జకీయ నాయకులు దుకాణ యజమానులకు అండగా నిలుస్తున్నారని ఆరోపించారు.

ఇటీవల ఎన్నికల్లో తనపై పోటీ చేసి ఓడిపోయిన కొందరు ఇలాంటి వ్యాపారులను ప్రోత్సహిస్తూ, వార్డు కౌన్సిలర్లు, మున్సిపల్ అధికారులు డబ్బులు డిమాండ్ చేస్తున్నారంటూ అసత్య ప్రచారం చేస్తున్నారని ఆయన విమర్శించారు.

ఎలాంటి ఆరోపణలకు తాము భయపడేది లేదని, మున్సిపాలిటీ ఆదాయాన్ని కాపాడేందుకు నిబంధనల ప్రకారం ముందుకు సాగుతామని రాజు తెలిపారు.



ప్రభుత్వ విద్యాలయాల్లో సకల సౌకర్యాలు

- విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా తరగతి, వసతి గదులు, మౌలిక వసతుల కల్పన
- ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్



ప్రజానావ, కోనరావుపేట: ప్రభుత్వ విద్యాలయాల్లో ప్రజా ప్రభుత్వం సకల సౌకర్యాలు కల్పిస్తుందని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు. కోనరావుపేట మండల కేంద్రంలో కస్తూర్బా గాంధీ బా లికల విద్యాలయంలో రూ.56 లక్షలతో నూతన వసతి గృహం, టాయిలెట్స్, రూ. 9 లక్షల 50 వేలతో భవిత కేంద్ర నిర్మాణానికి, రూ. 30 లక్షలతో ఐకేపీ గోడౌన్ నిర్మాణానికి గురువారం శంకుస్థాపన కార్యక్రమాన్ని నిర్వహించగా... ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్, వేము లవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరై శిలాఫలకాన్ని కాలనీ ఆవిష్కరించి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్,

విద్యాభివృద్ధికి అనేక చర్యలు

వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ... ప్రజా ప్రభుత్వం విద్యాభివృద్ధికి అనేక చర్యలు తీసుకుం టుందని తెలిపారు. నూతన తరగతి, వసతి గదులు, మౌలిక వసతుల నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తున్నదని వివరించారు. అలాగే అన్ని విద్యాలయాల్లో మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందిస్తున్నామని వెల్లడించారు. విద్యార్థులకు కాస్మోటిక్, డైట్ చార్జీలు పెంచిందని తెలిపారు. యంగ్ ఇండియా ఇంటర్నేషనల్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మాణానికి శ్రీకారం చుట్టిందని, అలాగే తెలంగాణ పబ్లిక్ స్కూళ్లను నిర్మించనున్నదని అని పేర్కొన్నారు. ఉపాధ్యాయుల పోస్టులు భర్తీ చేసిందని గుర్తు చేశారు. ప్రజా ప్రభుత్వం విద్యాభివృద్ధికి ప్రణాళిక ప్రకారం చర్యలు తీసుకుంటూ ముందుకు సాగుతుంది స్పష్టం చేశారు. విద్యార్థులు వసతులు సద్వినియోగం చేసుకోవాలని, మంచిగా చదివి ఉన్నత స్థానాలకు ఎద గాలని ఆకాంక్షించారు.



కస్తూర్బా బాలికల విద్యాలయంలో కలెక్టర్ తనిఖీ

ప్రజానావ, కోనరావుపేట: విద్యార్థులు అన్ని పాఠ్యాంశాలు నిత్యం సాధన చేయా లని రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆకాంక్షించారు. కోనరావుపేట మండల కేంద్రంలోని కేజీబీవీ విద్యాలయంలో జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ గురువారం తనిఖీ చేశారు. ముందుగా ఉపాధ్యాయులు, విద్యార్థుల హాజరు రిజిస్టర్ పరిశీలించారు. కిచెన్ లో మెనూ చార్ట్ పరిశీలించి.. దానికి అనుగుణంగా భోజన పదార్థాలు సిద్ధం చేస్తుండగా, తనిఖీ చేశారు. కూరగాయలు, బియ్యం,పప్పుల నాణ్యత పరిశీలించారు. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలు, వసతులను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రతి విద్యార్థి ఒక ప్రణాళిక ప్రకారం అన్ని పాఠ్యాంశాలను చదవడం, రాయడం సాధన చేయాలని పేర్కొన్నారు. దీంతో ఉత్తమ ఫలితాలు సాధించేందుకు అవకాశం ఉంటుందని స్పష్టం చేశారు. తాము అనుకున్న లక్ష్యం చేరుకోవాలని ఆకాంక్షించారు. ఏదైనా ఉద్యోగం, స్వయం ఉపాధిలో స్థిరపడాలని జిల్లా కలెక్టర్ ఆకాంక్షించారు.



తాళం వేసిన ఇంట్లో చోరీ

ప్రజానావ, వేములవాడ రూరల్: వేములవాడ రూ రల్ మండలం మర్రిపల్లి గ్రామానికి చెందిన పాటి కళ్యాణి అనే మహిళ తన ఇంట్లో దొంగతనం జరిగిందని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్టు రూరల్ ఎస్ఐ ప్రశాంత్ రెడ్డి తెలిపారు.వివరాలు కళ్యాణి తన అమ్మగారి ఇల్లు అయిన నాగయ్యపల్లికి గురువారం మధ్యాహ్నం 3 గంటల సమయంలో ఇంటికి తాళం వేసి వెళ్లింది. అదే రోజు రాత్రి 12 గంటల సమయంలో ఆమె అత్త రమ ఫోన్ చేసి గు ర్తుతెలియని వ్యక్తులు ఇంటి తాళం పగలగొట్టి లోప లికి ప్రవేశించినట్లు పున్నదని సమాచారం ఇవ్వగా ఇంటికి చేరుకున్న కళ్యాణి ఇంటిని పరిశీలించగా, ఇంటి తాళం పగలగొట్టి ఉండటంతో పాటు బీరువా తాళం కూడా తీసి అందులో భద్రపరిచిన సుమారు 1.5 తులాల బంగారు చైన్,7 వెండి మొలతాడులు చోరీకి గురైనట్లు గుర్తించింది.బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, గుర్తుతెలియని దొంగ లను గుర్తించేందుకు దర్యాప్తు చేపట్టినట్లు రూరల్ ఎస్ఐ ప్రశాంత్ రెడ్డి తెలిపారు.

ఆలయ అభివృద్ధి పనుల్లో మరింత వేగం పెంచాలి

- సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్



ప్రజానావ, వేములవాడ: వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ విస్తరణ, అభివృద్ధి పనుల్లో మరింత వేగం పెంచాలని రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు.వేములవాడ పట్టణంలో వేములవాడ టెంపుల్ ఏరియా డెవలప్మెంట్ అథారిటీ (వీటీఏడీఏ) ఆధ్వర్యంలో శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం విస్తరణ, అభివృద్ధి పనులు, నిత్యాన్నదాన సత్రం, బద్ది పోచమ్మ ఆలయం, 80 ఫీట్ల రోడ్డు నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఆర్ అండ్ బీ అధికారులతో కలిసి గురువారం క్షేత్రస్థాయిలో పరిశీలించి.. ఇప్పటి వరకు పూర్తి చేసిన పనులపై ఆరా తీశారు. రాజన్న ఆలయ విస్తరణ, అభివృద్ధి, బద్ది పోచమ్మ ఆలయ నిర్మాణ పనుల్లో భాగంగా ప్రతి పనికి సంబంధించి కూలీల సంఖ్య పెంచాలని, పనులు శరవేగంగా పూర్తి చేసేందుకు ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్లాలని ఆదేశించారు. ఆర్ అండ్ బీ అధికారులు అభివృద్ధి పనులను పరిశీలిస్తూ.. వేగంగా పూర్తి చేసేలా పర్యవేక్షణ చేయాలని స్పష్టం చేశారు. ఆలయం నుంచి మూలవాగు బ్రిడ్జి వరకు 80 ఫీట్ల రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించి.. మున్సిపల్ అధికారులకు జిల్లా కలెక్టర్ పలు సూచనలు చేశారు.

మానవత్వం చాటుకున్న పోలీసులు



ప్రజానావ, వేములవాడ టౌన్: వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్ సమీపంలో ఈరోజు సాయంత్రం శివ అనే వ్యక్తి అకస్మాత్తుగా ఫిట్స్ వచ్చి రోడ్డుపై కుప్ప కూలిపోయాడు. అదే సమయంలో విధి నిర్వహణ లో భాగంగా అక్కడ ఉన్న కానిస్టేబుళ్లు సల్మాన్, షకీ ల్, పంతులు నాయక్, నరేందర్, సతీష్ కుమార్, రాజ్‌కుమార్ ఈ విషయాన్ని గమనించారు.వెంటనే స్పందించిన పోలీసులు ఏమాత్రం ఆలస్యం చేయ కుండా బాధితుడి వద్దకు చేరుకుని మానవతా దృక్ప థంతో ప్రథమ చికిత్స అందించారు. బాధితుడికి అ వసరమైన సహాయం చేస్తూ చేతులు, కాళ్లు రుద్దడం తో కొద్దిసేపటికే ఆయన స్పృహలోకి వచ్చాడు.విధి నిర్వహణలో ఉన్నప్పటికీ ఆపదలో ఉన్న వ్యక్తిని గమ నించి, తక్షణమే స్పందించి మానవత్వం చాటుకున్న పోలీసు సిబ్బందిని స్థానిక ప్రజలు అభినందించారు.

రౌడీ షీటర్లు, హిస్టరీ షీటర్ల కదలికలపై నిఘా



- జిల్లా వ్యాప్తంగా రాత్రి ఆకస్మిక తనిఖీలు
- షీటర్ల ప్రస్తుత కార్యకలాపాలు, కదలికలపై ఆరా
- ఎస్పీ మహేష్ బి.గితే

ప్రజానావ, సిరిసిల్ల : ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తూ, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతూ ప్రజా జీవనానికి, శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే హెచ్చరించారు. బుధవారం రాత్రి జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో రౌడీ షీటర్లు, హిస్టరీ షీటర్ల ఇళ్లను, వారి కదలికలను పోలీసులు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈసందర్భంగా వారి ప్రస్తుత కార్యకలాపాలు, జీవన విధానం, కదలికలపై ఆరా తీసి, భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని నేర ప్రవృత్తికి దూరంగా ఉంటూ, సత్ప్రవర్తనతో జీవించాలని కౌన్సెలింగ్ నిర్వహించారు. రౌడీ షీటర్లు, హిస్టరీ షీటర్ల కదలికలపై పోలీసుల నిరంతర నిఘా ఉంటుందని, ఎవరైనా చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడినా, ప్రజలను భయభ్రాంతు లకు గురిచేసినా ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు. భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని నేరాలకు దూరంగా ఉంటూ, సత్ప్రవర్తనతో జీవిస్తున్న వారిని గుర్తించి నిబంధ నల ప్రకారం షీట్ల తొలగింపునకు చర్యలు తీసుకుం టామని తెలిపారు. పోలీస్ అధికారులు సూచించిన సమయాల్లో సంబంధిత వ్యక్తులు తప్పనిసరిగా పోలీస్ స్టేషన్‌కు హాజరుకావాలని, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై బైండోవర్ చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. జిల్లాలో శాంతియుత వాతావరణాన్ని కాపాడేందుకు పోలీసులు నిరంతరం అప్రమత్తంగా ఉంటారని, నేరాల కు పాల్పడే వారు ఎంతటివారైనా చట్టపరంగా కఠిన చర్యలు ఎదుర్కోవాల్సి ఉంటుందని ఎస్పీ హెచ్చరించారు.

సైబర్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలి

సైబర్ ఆర్థిక మోసాల నివారణకు జిల్లా వ్యాప్తంగా నవంబర్ నెలలో "యువర్ మనీ, యువర్ క్లిక్, యువర్ ఛాయిస్" నినాదంతో ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే తెలిపారు. గురువారం జిల్లా పోలీస్ కార్యాలయంలో సైబర్ అవ గాహన పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ నకిలీ కస్టమర్ కేర్ నంబర్లు, పెట్టుబడి మోసాలు, స్క్రీన్ షేరింగ్ యాప్‌లు, అనుమానాస్పద లిం కుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఓటీపీ, యూపీఐ పిన్ వివరాలను ఎవరికీ వెల్లడించవ ద్దని, ఆన్‌లైన్ చెల్లింపులకు ముందు వివరాలను ధృవీకరించు కోవాలని కోరారు. సైబర్ మోసానికి గురైతే వెంటనే 1930 నంబర్‌కు ఫోన్ చేయాలని లేదా www.cybercrime.gov.inలో ఫిర్యాదు చేయాలని సూచించారు.



దాడి కేసులో ముగ్గురికి మూడేళ్ల జైలు శిక్ష

ప్రజానావ, వేములవాడ: భూ వివాదం నేపథ్యంలో దాడికి పాల్పడిన ముగ్గురు నిందితులకు మూడేళ్ల కఠిన కారాగార శిక్ష విధిస్తూ సిరిసిల్ల సెకండ్ అడిషనల్ న్యాయస్థానం గురువారం తీర్పు వెల్లడిం చింది. కొనరావుపేట ఎస్ఐ రామ్మోహన్ తెలిపిన వివరాల ప్రకారం.. ఎగ్లాస్‌పూర్ గ్రామానికి చెందిన పిట్టల రాములు, పిట్టల చంద్ర మౌళి, పిట్టల తిరుప తిలు 2018 మే 23న భూ వివాదం కారణంగా ఓ కుటుంబంపై దాడి చేశారు. ఈ ఘటనలో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. బాధితుల ఫిర్యాదుతో కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు అనంతరం చా ర్జిషీట్ దాఖలు చేశారు. కోర్టులో నేరం రుజువు కావడంతో ముగ్గురికి ఒక్కొక్కరికి మూడేళ్ల కఠిన కారాగార శిక్ష విధిస్తూ న్యాయమూర్తి తీర్పు ఇ చ్చారు.





కేదార్‌నాథ్‌ను కమ్మేసిన మంచు దుప్పటి!

తాజా హిమపాతంతో తెల్లని మంచు అందాలు

• గడ్డకట్టించే చలితో భక్తులకు ఇబ్బందులు • తగ్గిన ఉష్ణోగ్రతలు.. ప్రతికూలంగా మారిన వాతావరణం • ఎత్తయిన ప్రాంతాల్లో ప్రయాణం, రాకపోకలకు సవాళ్లు

రుద్రప్రయాగ్: ఉత్తరాఖండ్‌లోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం కేదార్‌నాథ్ పరిసరాలను మంచు దుప్పటి కప్పేసింది. తాజాగా కురిసిన మంచుతో చుట్టుపక్కల పర్వత శ్రేణులన్నీ తెల్లగా మారి కనువిందు చేస్తున్నాయి. నవంబర్ తొలి వారంలోనే హిమపాతం చోటుచేసుకోవడంతో ఈ ప్రాంతంలో చలి తీవ్రత పెరిగింది. ముఖ్యంగా ఎత్తైన ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు గణనీయంగా పడిపోవడంతో సాధారణ జనజీవనంపై ప్రభావం పడుతోంది. కేదార్‌నాథ్ ఆలయం సముద్రమట్టానికి సుమారు 3,583 మీటర్ల ఎత్తులో ఉండటంతో ఇక్కడ నవంబర్ నుంచి శీతాకాల ప్రభావం మరింత ఎక్కువగా ఉంటుంది. పగటి వేళల్లోనూ ఉష్ణోగ్రతలు సున్నా డిగ్రీలకు సమీపంలో నమోదవుతుండగా, రాత్రివేళల్లో మైనస్ 5 నుంచి మైనస్ 7 డిగ్రీల వరకు పడిపోతున్నాయి. ఎముకలు కొరికే చలి, మంచు గాలులు, గడ్డకట్టే ఉష్ణోగ్రతలతో ఈ ప్రాంతం శీతలమయంగా మారుతోంది.

భక్తులకు ఎదురయ్యే ఇబ్బందులు

ఈ పరిస్థితుల్లో కేదార్‌నాథ్ పరిసరాలకు వెళ్లే భక్తులు, స్థానికులు తీవ్ర చలిని ఎదుర్కోవాల్సి ఉంటుంది. మంచుతో కప్పబడిన మార్గాల్లో నడవడం కష్టతరమవుతుంది. జారే రహదారులు, తక్కువ ఉష్ణోగ్రతలు, మారుతున్న వాతావరణం ప్రయాణానికి ఆటంకం కలిగించే అవకాశం ఉంది. వృద్ధులు, చిన్నపిల్లలు, శ్వాసకోశ సమస్యలున్నవారు చలి ప్రభావం పట్ల మరింత అప్రమత్తంగా ఉండాలి.

మరో నాలుగైదు రోజులు ఇదే పరిస్థితి?

నవంబర్ 5న అందుబాటులో ఉన్న వాతావరణ అంచనాల ప్రకారం.. నవంబర్ 6, 7, 8 తేదీల్లో ఆకాశం ఎక్కువగా నిర్మలంగానే ఉన్నప్పటికీ చలి మాత్రం కొనసాగనుంది. నవంబర్ 9న తేలికపాటి హిమపాతం నమోదయ్యే అవకాశముంది. 10న చలి తీవ్రత కొనసాగుతుండగా, 11న కూడా మంచు జల్లులు కురిసే సూచనలున్నాయి. అంటే రాబోయే వారం రోజులపాటు గడ్డకట్టించే చలి నుంచి పూర్తిస్థాయి ఉపశమనం లభించే అవకాశం లేదు.

యాత్రకు ముగింపు.. శీతాకాలానికి స్వాగతం

ఈ ఏడాది కేదార్‌నాథ్ ఆలయ ద్వారాలను నవంబర్ 11న భాయ్‌దూజ్ సందర్భంగా మూసివేయనున్నారు. అప్పటివరకు దర్శనాలు అందుబాటులో ఉంటాయి. అనంతరం ఉత్సవమూర్తిని సంప్రదాయబద్ధంగా ఉఖీమఠ్‌లోని ఓంకారేశ్వర్ ఆలయానికి తరలించి పూజలు నిర్వహిస్తారు. దీంతో యాత్రా సీజన్ ముగియనుంది.

బ్యాంకింగ్ సంక్షోభం.. పరాగ్వే అధ్యక్షుడి రాజీనామా

• ఉయెనో బ్యాంకుపై కేంద్ర బ్యాంకు చర్యలతో రాజకీయ ప్రకంపనలు
• మూడు రోజులుగా రాజధానిలో నిరసనలు
• ప్రజలకు క్షమాపణ చెప్పిన శాంటియాగో పెనా.. సంక్షోభంపై మౌనం



అసూన్‌సియాన్: పరాగ్వేలో బ్యాంకింగ్ సంక్షోభం రాజకీయ పరిణామాలకు దారితీసింది. ప్రముఖ డిజిటల్ రుణసంస్థ ఉయెనో బ్యాంకును కేంద్ర బ్యాంకు స్వాధీనం చేసుకున్న కొద్ది రోజులకే అధ్యక్షుడు శాంటియాగో పెనా తన పదవికి రాజీనామా చేశారు. దేశంలో నెలకొన్న ఉద్రిక్తతలు, ప్రజాస్వామ్య సంస్థలపై ప్రభావం పడకుండా ఉండేందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన ప్రకటించారు. సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో గురువారం విడుదల చేసిన వీడియోలో పెనా తన నిర్ణయాన్ని వెల్లడించారు. దేశ స్థిరత్వాన్ని, ప్రజాస్వామ్య వ్యవస్థలను కాపాడటం తనకు ముఖ్యమని పేర్కొన్నారు. ప్రజల విశ్వాసాన్ని దెబ్బతీయాలనే ఉద్దేశం తనకు ఎప్పుడూ లేదని చెబుతూ దేశ ప్రజలకు క్షమాపణలు తెలిపారు. అయితే బ్యాంకింగ్ సంక్షోభానికి తన బాధ్యతపై మాత్రం ఆయన ఎలాంటి స్పష్టత ఇవ్వలేదు. ఉయెనో బ్యాంకుతో అధ్యక్షుడికి సన్నిహిత సంబంధాలు ఉన్నాయన్న నేపథ్యంలో కేంద్ర బ్యాంకు చర్యలు రాజకీయంగా ప్రాధాన్యం సంతరించుకున్నాయి. రాజధాని అసూన్‌సియాన్‌లో వరుసగా మూడు రోజులుగా నిరసనలు కొనసాగుతున్నాయి. మరోవైపు పెనాపై అభిశంసన చేపట్టాలా? అనే అంశంపై చట్టసభ సభ్యుల మధ్య చర్చలు జరుగుతున్నాయి. ఈ పరిణామాల మధ్య ఆయన రాజీనామా చేయడం దేశ రాజకీయాల్లో చర్చనీయాంశమైంది.

నెల రోజుల్లో నివేదిక ఇవ్వండి

ఫిర్యాదుల కోసం నిరవధికంగా వేచి చూడొద్దు

• అందుబాటులో ఉన్న ఆధారాలతోనే విచారణ పూర్తిచేయాలి • ఉన్నతస్థాయి కమిటీకి సుప్రీం ఆదేశం



న్యూఢిల్లీ: నిరసనకారులపై పోలీసుల బల ప్రయోగం జరిగిందన్న ఆరోపణల విచారణలో జాప్యాన్ని సహించబోమని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) ఆధ్వర్యంలో జరిగిన ఆందోళనల సందర్భంగా చోటుచేసుకున్న ఘటనలపై విచారణ జరుపుతున్న ఉన్నతస్థాయి కమిటీ నెల రోజుల్లోగా ప్రాథమిక వాస్తవ నిర్ధరణ నివేదిక సమర్పించాలని ఆదేశించింది. మరిన్ని ఫిర్యాదులు వస్తాయని ఎదురుచూస్తూ విచారణను నిరవధికంగా కొనసాగించడానికి వీల్లేదని తేల్చిచెప్పింది. కమిటీ వద్ద ఇప్పటికే ఉన్న ఫిర్యాదులు, వీడియోలు, ఇతర ఆధారాలతో విచారణను ముందుకు తీసుకెళ్లాలని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని ధర్మాసనం సూచించింది. పోలీసు అధికారుల నుంచి అవసరమైన వివరణలు తీసుకుని, కోర్టు నిర్దేశించిన రెండు కీలక అంశాలపై నివేదిక ఇవ్వాలని పేర్కొంది. పిటిషనర్లు, బాధితుల తరఫు న్యాయవాదులు తమ వద్ద ఉన్న ఆధారాలను కమిటీకి అందజేయాలని కోరింది. ఈ వ్యవహారంలో పిటిషనర్లు సమర్పించామని చెబుతున్న ఫిర్యాదులకు, కమిటీకి వాస్తవంగా అందిన సమాచారానికి మధ్య వ్యత్యాసం ఉందని ధర్మాసనం గుర్తించింది. బాధితులు నేరుగా ఫిర్యాదు చేయకపోయినా, వారి తరఫున న్యాయవాదులు, ప్రజాహిత సంస్థలు సమర్పించే ఆధారాలను కూడా పరిగణనలోకి తీసుకోవాలని సూచించింది. అక్టోబర్ 31న కమిటీ సమర్పించినది కేవలం విచారణ పురోగతికి సంబంధించిన నివేదిక మాత్రమేనని, అందులో తుది వాస్తవ నిర్ధరణలు లేవని స్పష్టం చేసింది. జూలై 20న నిర్వహించిన చలో పార్లమెంట్ మార్చ్ సందర్భంగా జరిగిన హింస, పోలీసుల చర్యలపై ఫిర్యాదులు కోరుతూ 149 వార్తాపత్రికల్లో ప్రకటనలు ఇచ్చినా పెద్దగా స్పందన రాలేదని కమిటీ కోర్టుకు తెలిపింది. ఆన్‌లైన్ పోర్టల్, కార్యాలయం ద్వారా ఫిర్యాదులు స్వీకరించేందుకు అవకాశం కల్పించినట్లు వివరించింది. పిటిషన్లు, వీడియోలు, ఫిర్యాదులన్నింటినీ కమిటీకి అందజేయాలని ఆదేశించింది. తదుపరి విచారణను డిసెంబర్ 2కు వాయిదా వేసింది.

టైటన్ బోర్డు నుంచి నోయల్ టాటా నిష్క్రమణ

• 12 నుంచి డైరెక్టర్, వైస్ చైర్మన్ పదవులకు రాజీనామా
• టాటా గ్రూప్ పాలన మార్గదర్శకాల మేరకు నిర్ణయం
• ఇప్పటికే పలు గ్రూప్ సంస్థల బోర్డుల నుంచి ఔట్



న్యూఢిల్లీ: టాటా గ్రూప్ పాలన మార్గదర్శకాల మేరకు గ్రూప్ సంస్థల్లో కీలక పదవుల నుంచి వైదొలుగుతున్న నోయల్ ఎన్. టాటా తాజాగా టైటన్ కంపెనీ బోర్డు నుంచి తప్పుకోనున్నారు. ప్రముఖ ఆభరణాలు, గడియారాల తయారీ సంస్థ అయిన టైటన్‌లో డైరెక్టర్, వైస్ చైర్మన్ పదవులకు నవంబరు 12 నుంచి వీడ్కోలు పలకనున్నారు. ఈ విషయాన్ని కంపెనీ స్టాక్ ఎక్స్ఛేంజీలకు సమర్పించిన నియంత్రణ నివేదికలో వెల్లడించింది. ప్రస్తుతం టాటా ట్రస్ట్స్ చైర్మన్‌గా ఉన్న నోయల్ టాటా వయసు నవంబరు 12 నాటికి 70 ఏళ్లకు చేరుకోనుంది. టాటా గ్రూప్ గవర్నెన్స్ మార్గదర్శకాలకు అనుగుణంగా నాన్ ఎగ్జిక్యూటివ్, నాన్ ఇండిపెండెంట్ డైరెక్టర్, వైస్ చైర్మన్ బాధ్యతల నుంచి నోయల్ టాటా వైదొలగనున్నట్లు టైటన్ తెలిపింది. గ్రూప్ సంస్థల బోర్డుల్లో పదవుల కొనసాగింపునకు సంబంధించి అమలవుతున్న నిబంధనల్లో భాగంగానే ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొంది.

ఇప్పటికే పలు సంస్థల నుంచి..

నోయల్ టాటా ఇప్పటికే టాటా గ్రూప్‌నకు చెందిన పలు సంస్థల బోర్డుల నుంచి తప్పుకున్నారు. ట్రెంట్, వోల్టాస్, టాటా స్టీల్, టాటా ఇన్వెస్ట్‌మెంట్ కార్పొరేషన్, టాటా ఇంటర్నేషనల్ వంటి సంస్థల డైరెక్టర్ పదవుల నుంచి వైదొలిగారు. టాటా సన్స్‌లో అతిపెద్ద వాటాదారైన టాటా ట్రస్ట్స్‌కు ఆయన చైర్మన్‌గా కొనసాగుతున్నారు. కాగా, కంపెనీల చట్టం–2013 ప్రకారం మేనేజింగ్ డైరెక్టర్, పూర్తికాల డైరెక్టర్ పదవుల్లో 70 ఏళ్ల లేదా అంతకంటే ఎక్కువ వయసున్న వారిని నియమించడానికి, కొనసాగించడానికి ప్రత్యేక నిబంధనలు వర్తిస్తాయి.







ఫుట్‌బాల్‌కు గోల్ మెషీన్ గుడ్‌బై

రొనాల్డో మొత్తం 146 అంతర్జాతీయ గోల్స్ సాధించాడు. పురు షుల ఫుట్‌బాల్‌లో ఇదే ప్రపంచ రికార్డు. ఈ జాబితాలో రెండో స్థానంలో ఉన్న మెస్సీ కంటే రొనాల్డో 20 గోల్స్ ముందున్నాడు. అంతర్జాతీయ మ్యాచ్‌ల్లో 10 హ్యాట్రిక్ లు నమోదు చేశాడు. 2021లో లక్సెంబర్గ్‌పై మూడు గోల్స్ చేయడంతో అంతర్జాతీయ ఫుట్‌బాల్‌లో 10 హ్యాట్రిక్‌లు సాధించిన తొలి ఆటగాడిగా నిలిచాడు.

ఫుట్‌బాల్ దిగ్గజం క్రిస్టియానో రొనాల్డో తన 23 ఏళ్ల సుదీర్ఘ అంతర్జాతీయ కెరీర్‌కు ముగింపు పలికాడు. పోర్చుగల్ జాతీయ జట్టు తరపున ఇకపై ఆడబోనని ప్రకటించడంతో అంతర్జాతీయ ఫుట్‌బాల్‌లో ఓ శకం ముగిసింది. తన అసాధారణ ఆటతీరుతో ఎన్నో రికా ర్డులు సృష్టించిన రొనాల్డో.. గోల్స్, మ్యాచ్‌ల సంఖ్యలో ఇప్పటికీ ప్రపంచ ఫుట్‌బాల్‌లో అగ్రస్థానంలో కొనసా గుతున్నాడు. ఆరు వేర్వేరు ఫిఫా ప్రపంచకప్ టోర్నీల్లో గోల్స్ చేసిన ఏకైక పురుష ఆటగాడిగా రొనాల్డో చరిత్ర సృష్టించాడు.

23ఏళ్ల అంతర్జాతీయ కెరీర్‌కు వీడ్కోలు పలికిన రొనాల్డో

- 234 అంతర్జాతీయ మ్యాచ్‌లు.. 146 గోల్స్‌తో ఫుట్‌బాల్‌లో ప్రపంచ రికార్డు
- ఆరు ప్రపంచకప్‌లలో గోల్స్ చేసిన ఏకైక ఆటగాడిగా అరుదైన ఘనత

లిస్బన్: ఫుట్‌బాల్ దిగ్గజం క్రిస్టియానో రొనాల్డో తన 23 ఏళ్ల సుదీర్ఘ అంతర్జాతీయ కెరీర్‌కు ముగింపు పలికాడు. పోర్చుగల్ జాతీయ జట్టు తరపున ఇకపై ఆడబోనని ప్రకటించడంతో అంతర్జాతీయ ఫుట్‌బాల్‌లో ఓ శకం ముగిసింది. తన అసాధారణ ఆటతీరుతో ఎన్నో రికా ర్డులు సృష్టించిన రొనాల్డో.. గోల్స్, మ్యాచ్‌ల సంఖ్యలో ఇప్పటికీ ప్రపంచ ఫుట్‌బాల్‌లో అగ్రస్థానంలో కొనసా గుతున్నాడు. ఆరు వేర్వేరు ఫిఫా ప్రపంచకప్ టోర్నీల్లో గోల్స్ చేసిన ఏకైక పురుష ఆటగాడిగా రొనాల్డో చరిత్ర సృష్టించాడు. 2006 నుంచి జరిగిన ప్రతి ప్రపంచకప్ లోనూ పాల్గొన్నాడు. అతని చిరకాల ప్రత్యర్థి లియోనెల్ మెస్సీ కూడా ఇదే ఘనత సాధించినప్పటికీ, ప్రపంచకప్ టైటిల్‌ను మాత్రం రొనాల్డో గెలుచుకోలేకపోయాడు. ప్రపంచకప్ టోర్నీల్లో మొత్తం 11 గోల్స్ చేసి ఆల్‌టైమ్ జాబితాలో తొమ్మిదో స్థానంలో నిలిచాడు. 2018 రష్యా ప్రపంచకప్‌లో నాలుగు గోల్స్ సాధించడం అతని అత్యుత్తమ ప్రదర్శన. స్పెయిన్‌పై గ్రూప్ దశలో హ్యాట్రిక్ కూడా నమోదు చేశాడు. పోర్చుగల్ తరపున రొనాల్డో మొత్తం 146 అంతర్జాతీయ గోల్స్ సాధించాడు. పురు షుల ఫుట్‌బాల్‌లో ఇదే ప్రపంచ రికార్డు. ఈ జాబితాలో రెండో స్థానంలో ఉన్న మెస్సీ కంటే రొనాల్డో 20 గోల్స్ ముందున్నాడు. అంతర్జాతీయ మ్యాచ్‌ల్లో 10 హ్యాట్రిక్ లు నమోదు చేశాడు. 2021లో లక్సెంబర్గ్‌పై మూడు గోల్స్ చేయడంతో అంతర్జాతీయ ఫుట్‌బాల్‌లో 10 హ్యాట్రిక్‌లు సాధించిన తొలి ఆటగాడిగా నిలిచాడు.

23 ఏళ్లుగా గోల్.. గోల్..

2004లో యూరోపియన్ చాంపియన్‌షిప్‌లో గ్రీస్‌పై తొలి అంతర్జాతీయ గోల్ సాధించిన రొనాల్డో.. వరుసగా 23 క్యాలెండర్ సంవత్సరాల్లో కనీసం ఒక్క గోల్ చొప్పున నమోదు చేశాడు. ఈ ఏడాది ప్రపంచకప్‌లో క్రొయేషియాపై పెనాల్టీ ద్వారా తన చివరి అంతర్జాతీ య గోల్ సాధించాడు.

పురుషుల అంతర్జాతీయ ఫుట్ బాల్‌లో అత్యధికంగా 234 మ్యాచ్‌లు ఆడిన ఆటగాడి గానూ ప్రపంచ రికార్డు అతని పేరిటే ఉంది. ఈ జాబితాలో రెండో స్థానంలో ఉన్న మెస్సీ కంటే 26 మ్యాచ్‌లు ఎ క్కువగా ఆడాడు. 2003 ఆగస్టులో కజకిస్థాన్‌తో మ్యాచ్‌లో లూయిస్ ఫిగో స్థానంలో ప్రత్యామ్నాయ ఆటగాడిగా మైదానంలోకి దిగి అంతర్జాతీయ అరంగేట్రం చేశాడు.

నెరవేరని వెయ్యి గోల్స్ లక్ష్యం

క్లబ్, దేశం తరపున కలిపి రొనాల్డో ఇప్పటివరకు 985 గోల్స్ సాధించాడు. కెరీర్‌లో వెయ్యి గోల్స్ పూర్తి చేయా లన్నది అతని లక్ష్యం. అంతర్జాతీయ ఫుట్‌బాల్‌కు వీడ్కో లు పలికినప్పటికీ, సౌదీ అరేబియాకు చెందిన అల్ నసర్ క్లబ్ తరపున ఆడుతూ ఆ లక్ష్యాన్ని చేరుకునే అవ కాశం ఉంది.



ఫుట్‌బాల్ దిగ్గజం క్రిస్టియానో రొనాల్డో తన 23 ఏళ్ల సుదీర్ఘ అంతర్జాతీయ కెరీర్‌కు ముగింపు పలికాడు. పోర్చుగల్ జాతీయ జట్టు తరపున ఇకపై ఆడబోనని ప్రకటించడంతో అంతర్జాతీయ ఫుట్‌బాల్‌లో ఓ శకం ముగిసింది. తన అసాధారణ ఆటతీరుతో ఎన్నో రికా ర్డులు సృష్టించిన రొనాల్డో.. గోల్స్, మ్యాచ్‌ల సంఖ్యలో ఇప్పటికీ ప్రపంచ ఫుట్‌బాల్‌లో అగ్రస్థానంలో కొనసా గుతున్నాడు. ఆరు వేర్వేరు ఫిఫా ప్రపంచకప్ టోర్నీల్లో గోల్స్ చేసిన ఏకైక పురుష ఆటగాడిగా రొనాల్డో చరిత్ర సృష్టించాడు.



వైష్ణవికి చుక్కెదురు!

- చెన్నై ఓపెన్ సింగిల్స్‌లో ముగిసిన ప్రయాణం
- రెండో రౌండ్‌లో రష్యా ప్లేయర్ చేతిలో ఓటమి
- డబుల్స్‌లో క్వార్టర్ ఫైనల్‌కు దూసుకెళ్లిన మాయ–శ్రీవల్లి జోడీ.. చెక్ జోడీపై ఘన విజయం



చెన్నై: చెన్నై ఓపెన్ టెన్నిస్ టోర్నీలో భారత నంబర్‌వన్ వైష్ణవి అడ్కర్ ప్రయాణం రెండో రౌండ్‌లోనే ముగిసింది. గురువారం జరిగిన మ్యాచ్ లో రష్యాకు చెందిన అనస్తాసియా జఖరోవా చేతిలో 3–6, 0–6తో ఓటమి పాలైంది. మరోవైపు డబుల్స్‌లో మాయ రాజేశ్వరన్ రేవతి, శ్రీవల్లి భాంఖ్రిపాటి జోడీ అద్భుత ప్రదర్శనతో క్వార్టర్ ఫైనల్‌కు చేరింది. మూడో సీడ్ చెక్ రిపబ్లిక్ జోడీ అనెటా కుచ్మోవా, అనెటా లబౌట్ కోవాలను 6–3, 6–2తో ఓడించింది. తొలి రౌండ్‌లో బ్రిటన్ క్రీడాకారి ణి జోడీ బరేజ్‌పై పోరాడి విజయం సాధించిన వైష్ణవి.. రెండో రౌండ్‌లో మాత్రం జఖరోవా దూకుడును నిలువరించలేకపోయింది. ఏడో సీడ్‌గా బరిలోకి దిగిన రష్యా ప్లేయర్ తన పదునైన బ్యాక్‌హ్యాండ్ షాట్లతో భార త క్రీడాకారిణిని ఇబ్బంది పెట్టింది. కోర్టు నలుమూలలకు బంతులను పంపిస్తూ ఆటపై పూర్తి పట్టు సాధించింది. మ్యాచ్ ఆరంభం నుంచే వైష్ణవిపై ఒత్తిడి పెరిగింది. మూడో గేమ్‌లో రెండు బ్రేక్ పాయింట్లను కాపాడుకున్నప్పటికీ, బ్యాక్‌హ్యాండ్ పొరపాటుతో జఖరోవాకు ఆధిక్యం లభించింది. ఆ తర్వాత బ్రేక్ పాయింట్ల కోసం వైష్ణవి తీవ్రంగా ప్రయ త్నించినా సఫలం కాలేదు. వరుస రిటర్న్ పొరపాట్లతో మరోసారి సర్వీస్ కోల్పోయింది. తొలి సెట్‌లో 2–5తో వెనుకబడిన సమయంలో ఎడమ తొడకు గాయం కావడంతో వైద్య విరామం తీసుకుంది. తొడకు కట్టు కట్టుకుని తిరిగి కోర్టులోకి వచ్చిన ఆమె ప్రత్యర్థి సర్వీస్‌ను బ్రేక్ చేసినా, ఆ ఊపును కొనసాగించలేక తొలి సెట్‌ను 3–6తో కోల్పోయిం ది. రెండో సెట్‌లో వైష్ణవి ఆటలో మరిన్ని తప్పిదాలు చోటుచేసుకున్నా యి. జఖరోవా మాత్రం నిలకడగా ఆడుతూ వరుస పాయింట్లు సాధిం చింది. దీంతో భారత ప్లేయర్ ఒక్క గేమ్ కూడా గెలవకుండానే రెండో సెట్‌ను కోల్పోయింది. ఈ ఓటమితో సింగిల్స్ విభాగంలో మాయ రాజేశ్వరన్ మాత్రమే భారత్ తరపున మిగిలింది. వైల్డ్‌కార్డ్‌తో బరిలోకి దిగిన సహజ యమలపల్లి తొలి రౌండ్‌లోనే నిష్క్రమించింది.

జోరుమీదున్న మాయ–శ్రీవల్లి జోడీ

సింగిల్స్‌లో నిరాశ ఎదురైనప్పటికీ, డబుల్స్‌లో మాయ–శ్రీవల్లి జోడీ భారత అభిమానులకు ఆనందాన్నిచ్చింది. మూడో సీడ్ చెక్ జోడీపై తొలి సెట్‌ను 6–3తో సొంతం చేసుకున్న భారత జోడీ, రెండో సెట్‌లో నూ ఆధిపత్యం కొనసాగించి 6–2తో గెలిచింది. దీంతో టోర్నీ క్వార్టర్ ఫైనల్‌కు అర్హత సాధించింది. ఇతర మ్యాచ్‌ల్లో.. మరో రెండో రౌండ్ మ్యాచ్‌లో జపాన్ క్రీడాకారిణి మాయి హొంటామా.. కజకిస్థాన్ క్రీడాకారిణి జిబెక్ కులాంబయేవాపై 4–6, 6–4, 7–5తో విజయం సాధించి క్వార్టర్ ఫైనల్‌కు చేరింది. పోలాండ్‌కు చెందిన మూడో సీడ్ మగ్దా లినెట్ 7–6 (5), 6–0తో జపాన్ ప్లేయర్ మోయుకా ఉచిజి మాను ఓడించింది. ఇటలీకి చెందిన 10వ సీడ్ లుక్రెజియా స్టెఫానిని 6–2, 6–3తో స్విట్జర్లాండ్ క్రీడాకారిణి సిమోనా వాల్టర్ట్‌పై గెలిచి తదుపరి రౌండ్‌లోకి ప్రవేశించింది.





గురి తప్పలేదు..

- ప్రపంచ వేదికపై మెరిసిన జయ్‌పాల్ మాల్వియా
- 10 మీటర్ల ఎయిర్ పిస్టల్‌లో రజత పతకం
- 2028 ఒలింపిక్స్‌కు ఖాయమైన తొలి షూటింగ్ కోటా
- మను, సురుచికి వ్యక్తిగత విభాగంలో నిరాశ

దోహా: భారత షూటింగ్‌లో యువ సంచలనం జయ్‌పాల్ మాల్వియా అంతర్జాతీయ వేదికపై సత్తా చాటాడు. 2028 లాస్‌ఏంజెలెస్ ఒలింపిక్స్‌కు భారత్ తరపున షూటింగ్‌లో తొలి కోటా స్థానాన్ని ఖాయం చేశాడు. దోహాలో జరుగుతు న్న ఐఎస్ఎస్ఎఫ్ ప్రపంచ షూటింగ్ చాంపియన్‌షిప్‌లో పురుషుల 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ విభాగంలో రజత పత కాన్ని సొంతం చేసుకున్నాడు. గురువారం జరిగిన ఫైనల్లో 242.2 పాయింట్లతో రెండో స్థానంలో నిలిచాడు. చైనాకు చెందిన కై హు 243.9 పాయింట్లతో స్వర్ణం సాధించగా.. చెక్ రిపబ్లిక్ షూటర్ జింద్రిచ్ దుబోవీ 220.9 పాయింట్లతో కాంస్య పతకాన్ని దక్కించుకున్నాడు. ఈ విజయంతో జయ్ పాల్ పతకంతో పాటు భారత్‌కు తొలి ఒలింపిక్ బెర్త్‌ను అం దించిన షూటర్‌గా నిలిచాడు.

తడబాటు నుంచి అద్భుత పునరాగమనం

క్వాలిఫికేషన్‌లో ఆరు సిరీస్‌లు కలిపి 585 పాయింట్లు సాధించిన జయ్‌పాల్ మూడో స్థానంతో ఫైనల్‌కు అర్హత పొం దాడు. అయితే తుది పోరులో ఆరంభం నుంచే అతడికి గట్టి పోటీ ఎదురైంది. తొలి ఐదు షాట్లలో రెండో ప్రయత్నంలో 9.2 పాయింట్లకే పరిమితమైనా.. చివరి షాట్‌లో 10.6 పాయింట్లు సాధించి పుంజుకున్నాడు. మొదటి సిరీస్ ము గిసేసరికి 50.5 పాయింట్లతో మూడో స్థానంలో నిలిచాడు. తర్వాతి పది షాట్లలో 100 పాయింట్లు సాధించినప్పటికీ నాలుగో స్థానానికి పడిపోయాడు. కీలక సమయంలో 10.7 పాయింట్ల షాట్‌తో మళ్లీ పోటీలోకి వచ్చాడు. ఇన్లాం షంసు ద్దీనోవ్ ఎలిమినేట్ కావడంతో జయ్‌పాల్‌కు ముందంజ వేసే అవకాశం లభించింది. చైనా షూటర్ కై హుతో ఆధిక్యం కో సం పోటీపడుతూ రెండో స్థానానికి చేరుకున్నాడు. ఈ క్రమంలోనే భారత్‌కు ఒలింపిక్ కోటా ఖాయమైంది. చివరి వరకు ఒత్తిడిని అధిగమిస్తూ పోరాడిన జయ్‌పాల్.. ఒక దశలో 9.7 పాయింట్ల షాట్‌తో వెనుకబడినా, వెంటనే 10.7 పాయింట్లతో బదులిచ్చాడు. చివరకు రజత పతకాన్ని అందు కుని దేశానికి గర్వకారణంగా నిలిచాడు. విజయం అనం తరం జయ్‌పాల్ మాట్లాడుతూ.. ప్రేక్షకుల ప్రోత్సాహం తన లో మరింత ఉత్సాహాన్ని నింపిందని తెలిపాడు. ఈ ఘనత సాధించడంలో భారత షూటింగ్ సమాఖ్య, స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా (సాయ్), ఒలింపిక్ గోల్ట్ క్వెస్ట్ (ఓజీక్యూ), మధ్యప్రదేశ్ ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వం అందించిన సహకారం ఎంతో ఉందని పేర్కొన్నాడు. దేశానికి పతకంతో పాటు ఒలింపిక్ కోటాను అందించడం ఆనందంగా ఉంద న్నాడు.

మను, సురుచికి అందని పతకాలు

మహిళల 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ విభాగంలో భారత స్టార్ షూటర్లు మను భాకర్, సురుచి ఇందర్ సింగ్ నిరాశ పరిచా రు. పారిస్ ఒలింపిక్స్‌లో రెండు కాంస్య పతకాలు సాధించిన మను 179.9 పాయింట్లతో ఐదో స్థానానికి పరిమితమైంది. ఆసియా క్రీడల మిక్స్‌డ్ టీమ్ స్వర్ణ విజేత సురుచి 158.3 పాయింట్లతో ఆరో స్థానంలో నిలిచింది. మను 18వ షాట్ తర్వాత, సురుచి 16వ షాట్ తర్వాత ఎలిమినేట్ అయ్యారు. ఈ విభాగంలో చైనా షూటర్లు సత్తా చాటారు. జియాంగ్ రాన్సిన్ 242.4 పాయింట్లతో స్వర్ణం, యావో కియాన్‌షున్ 242.1 పాయింట్లతో రజతం గెలుచుకున్నారు. హంగేరీకి చెందిన వెరోనికా మేజర్ 222.1 పాయింట్లతో కాంస్యం సాధించింది. ఈ ముగ్గురూ తమ దేశాలకు ఒలింపిక్ కోటా లను సాధించారు.

టీమ్ విభాగంలో రజతం

వ్యక్తిగత పోటీల్లో నిరాశ ఎదురైనా టీమ్ ఈవెంట్‌లో భారత మహిళా షూటర్లు రజత పతకంతో మెరిశారు. మను భాకర్, సురుచి ఇందర్ సింగ్, సైన్యం కలిసి మొత్తం 1,738 పా యింట్లు సాధించి రెండో స్థానంలో నిలిచారు. చైనా జట్టు 1,745 పాయింట్లతో స్వర్ణాన్ని కైవసం చేసుకుంది. ముగ్గురు షూటర్లు వ్యక్తిగత క్వాలిఫికేషన్‌లో సాధించిన పాయింట్ల మొత్తాన్ని పరిగణనలోకి తీసుకుని టీమ్ విజేతలను నిర్ణయి స్తారు. అయితే ఈ విభాగంలో సాధించిన పతకానికి ఒలింపి క్ కోటా లభించదు.

వెండితెరపై మహా ఇతిహాస వైభవం!

రామాయణానికి అత్యాధునిక దృశ్యరూపం.. రాముడిగా రణ్‌బీర్.. రావణుడిగా యశ్ అభినయం ప్రత్యేక ఆకర్షణ



రివ్యూ

దేవతలు, అసురుల మధ్య ముల్లోకాల ఆధిపత్యం కోసం సాగిన పోరాటమే ఈ కథకు నేపథ్యం. శ్రీమహావిష్ణువు అనుగ్రహంతో దేవతలు అసురులను ఓడించి లంకను తమ ఆధీనంలోకి తెచ్చుకుంటారు. నగర పాలనా బాధ్యతలను కుబేరుడికి అప్పగిస్తారు. ఈ పరాజయంతో ఆగ్రహానికి గురైన అసుర రాకుమారి కైకసి (శోభన) తన కుమారుడు దశాననుడికి గతంలో తమ జాతి ఎదుర్కొన్న అవమానాలను గుర్తుచేస్తుంది. సంగీతంపై ఆసక్తితో కాలం గడుపుతున్న దశాననుడు తల్లి మాటలతో ప్రభావితమై బ్రహ్మదేవుడి కోసం కఠోర తపస్సు ఆచరిస్తాడు. దేవతలు, అసురుల చేతిలో మరణం సంభవించకుండా వరం పొందుతాడు. ఆ వరంతో అపారమైన శక్తిని సంపాదించిన అతడు లంకను తిరిగి స్వాధీనం చేసుకుని, ముల్లోకాలపై ఆధిపత్యం చెలాయించాలని సంకల్పిస్తాడు. అలా రావణుడిగా అవతరించిన దశాననుడి కథ ఒకవైపు సాగుతుండగా.. మరోవైపు అయోధ్యలో దశరథుడి పాలన, శ్రీరాముడి బాల్యం, పట్టాభిషేకానికి ముందు చోటుచేసుకున్న పరిణామాలు కథలో కీలకంగా మారతాయి. చివరకు సీతాపహరణంతో తొలి భాగం ముగుస్తుంది.

ఎలా ఉందంటే..

భారతీయుల జీవన విధానంలో, సంస్కృతిలో విడదీయలేని భాగమైన రామాయణాన్ని మరోసారి వెండితెరపైకి తీసుకొచ్చే ప్రయత్నం చేశారు దర్శకుడు నితేశ్ తివారీ. అయితే ఈసారి కథను చెప్పడానికి ఆయన ఎంచుకున్న మార్గం భారీ దృశ్యాలు, అత్యాధునిక సాంకేతికత, అద్భుతమైన నిర్మాణ విలువలు. తరతరాలుగా తెలిసిన ఇతిహాసమే అయినప్పటికీ, దాన్ని కొత్త తరానికి ఆసక్తికరంగా అందించాలన్న ప్రయత్నం స్పష్టంగా కనిపిస్తుంది. ముఖ్యంగా రామాయణంలోని ప్రధాన ఘట్టాలను భారీ స్థాయిలో చూపించడంలో దర్శకుడు సఫలమయ్యారు. కథ ప్రారంభంలోనే దేవతలు, అసురుల మధ్య జరిగే యుద్ధం ప్రేక్షకులను మరో ప్రపంచంలోకి తీసుకెళ్తుంది. సాధారణంగా రామాయణ కథనాల్లో పెద్దగా ప్రాధాన్యం దక్కని రావణుడి బాల్యం, అతడి నేపథ్యం, లంకను తిరిగి చేజిక్కించుకోవాలన్న పట్టుదల వంటి అంశాలను ఈ చిత్రంలో విస్తృతంగా చూపించారు. రావణుడి వ్యక్తిత్వం వెనుక ఉన్న భావోద్వేగాలను పరిచయం చేస్తూ కథను ముందుకు నడిపించిన తీరు ఆసక్తికరంగా ఉంటుంది. మరోవైపు శ్రీరాముడి జననం నుంచి బాల్యం వరకు సాగిన ఘట్టాలు, ఆయనలోని ధైర్య సాహసాలు, ధర్మనిష్ఠను ఆవిష్కరించిన విధానం ఆకట్టుకుంటుంది. రాముడు, రావణుడి పాత్రల పరిచయానికి దర్శకుడు ఇచ్చిన ప్రాధాన్యం సినిమా స్థాయిని పెంచుతుంది. తాటకి, సుబాహులతో రాముడు తలపడే పోరాట సన్నివేశాలు తొలి భాగంలో ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తాయి. యాక్షన్ కొరియోగ్రఫీ, విజువల్ ఎఫెక్ట్స్ ఈ సన్నివేశాలకు అదనపు బలాన్నిచ్చాయి.

అద్భుతమైన భావోద్వేగాలు

సీతాస్వయంవరం, రామసీతల వివాహం, అయోధ్యలో పట్టాభిషేకం చుట్టూ చోటుచేసుకునే పరిణామాలు కథలో భావోద్వేగాలను పెంచుతాయి. ముఖ్యంగా దశరథుడు, కైకేయి, రాముడి మధ్య సాగే సన్నివేశాల్లో కుటుంబ బంధాలు, ధర్మసంకటాలను చక్కగా ఆవిష్కరించారు. విరామం తర్వాత వనవాస ఘట్టాలతో కథ మరింత ఆసక్తికరంగా మారుతుంది. అడవిలో ఎదురయ్యే సవాళ్లు, అసురులతో పోరాటాలు, శూర్పణఖ ఘట్టం వంటి పరిణామాలు కథనానికి వేగాన్ని అందిస్తాయి. రెండో భాగంలో రావణుడి వ్యక్తిత్వానికి సంబంధించిన మరో కోణాన్ని చూపించే ప్రయత్నం చేశారు. విద్యుత్‌జిహ్వాడితో అతడి మధ్య సాగే సన్నివేశాలు కథకు ప్రత్యేకతను తీసుకొస్తాయి. ఇక సీతాపహరణం, జటాయువుతో రావణుడు చేసే పోరాటం, పుష్పక విమానం చుట్టూ అల్లిన దృశ్యాలు తెరపై అద్భుతంగా కనిపిస్తాయి. ముఖ్యంగా జటాయువు ఘట్టం భావోద్వేగాలతో పాటు భారీ యాక్షన్ అనుభూతిని అందిస్తుంది. అయితే కథలోని కొన్ని సన్నివేశాలు నెమ్మదిగా సాగడం, కొన్ని పాత్రలకు ఆశించిన స్థాయిలో ప్రాధాన్యం దక్కకపోవడం కొంత నిరాశ కలిగిస్తాయి. అయినప్పటికీ, కథలోని ప్రధాన ఘట్టాలను దృశ్యపరంగా గొప్పగా మలచడంలో దర్శకుడు చూపిన శ్రద్ధ మెప్పిస్తుంది. పురాణ కథను కేవలం భక్తిభావంతో కాకుండా భారీ ఫాంటసీ చిత్ర స్థాయిలో తెరకెక్కించడం ఈ సినిమాకు మరో ప్రత్యేకత. చిన్నారులతో పాటు కుటుంబ ప్రేక్షకులనూ ఆకట్టుకునే అంశాలు ఇందులో పుష్కలంగా ఉన్నాయి.

ఎవరెలా చేశారంటే..

శ్రీరాముడి పాత్రలో రణ్‌బీర్ కపూర్ ఆకట్టుకున్నారు. ఆ పాత్రకు అవసరమైన ప్రశాంతత, హుందాతనం, గంభీరతలను తన అభినయంతో చక్కగా పలికించారు. ముఖ్యంగా వనవాసానికి ముందు ఎదురయ్యే భావోద్వేగ పరిస్థితులు, సీతాపహరణం అనంతరం రాముడిలో కనిపించే వేదనను సహజంగా ప్రదర్శించారు. పోరాట సన్నివేశాల్లోనూ తనదైన ముద్ర వేశారు. రావణుడిగా యశ్ తెరపై కనిపించిన ప్రతిసారీ ప్రత్యేకమైన ప్రభావాన్ని చూపించారు. శక్తి, అహంకారం, ఆవేశం కలగలిసిన రావణుడి పాత్రకు ఆయన రూపం, నటన బాగా సరిపోయాయి. పాత్ర పరిచయ సన్నివేశాల నుంచే ప్రేక్షకుల్లో ఆసక్తిని పెంచారు. తెరపై ఎక్కువసేపు కనిపించకపోయినా కథనంలో రావణుడి ఉనికి బలంగా అనిపిస్తుంది. ద్వితీయార్ధంలో వచ్చే కీలక పోరాట ఘట్టాల్లోనూ యశ్ నటన ఆకట్టుకుంటుంది. సీత పాత్రలో సాయిపల్లవి తన సహజమైన అభినయంతో మెప్పించారు. పాత్రకు అవసరమైన ప్రశాంతత, ఆత్మవిశ్వాసం, భావోద్వేగాలను చక్కగా ప్రదర్శించారు. లక్ష్మణుడిగా రవిదూబే, శూర్పణఖగా రకుల్ ప్రీత్‌సింగ్ తమ పాత్రలకు న్యాయం చేశారు. కాజల్, వివేక్ ఒబెరాయ్ తదితరులకు పరిమితమైన పాత్రలే దక్కాయి.

సాంకేతికంగా అద్భుతం..

ఈ సినిమాకు ప్రధాన బలం సాంకేతిక విభాగాల పనితీరు. ముఖ్యంగా ఆస్కార్ అవార్డులు అందుకున్న డీఎన్‌ఈజీ సంస్థ రూపొందించిన విజువల్ ఎఫెక్ట్స్ చిత్రానికి అంతర్జాతీయ స్థాయి రూపాన్ని తీసుకొచ్చాయి. దేవతలు, అసురుల లోకాలు, లంకా నగరం, అడవులు, యుద్ధ సన్నివేశాలు తెరపై అత్యంత వైభవంగా కనిపిస్తాయి. ప్రతి ఘట్టానికి ప్రత్యేకమైన దృశ్యభాషను రూపొందించడంలో చిత్ర బృందం సఫలమైంది.

గంభీరతకు తగ్గటు సంగీతం

రెహమాన్, హన్స్ జిమ్మర్ అందించిన సంగీతం కథలోని గంభీరతకు తగినట్లుగా సాగుతుంది. నేపథ్య సంగీతం కీలక సన్నివేశాల తీవ్రతను పెంచుతుంది. పంకజ్ కుమార్, ఛాయాగ్రహణం, నిర్మాణ రూపకల్పన విభాగాల పని తీరు సినిమాకు మరింత వైభవాన్ని తీసుకొచ్చాయి. ప్రతి ఫ్రేమ్‌లోనూ భారీ నిర్మాణం కనిపిస్తుంది. దర్శకుడు తన ఆలోచనలకు అనుగుణంగా సాంకేతిక బృందం నుంచి అత్యుత్తమ పనితీరును రాబట్టుకున్నారు. కొన్ని చోట్ల కథనం నెమ్మదించినా, దృశ్యాల పరంగా మాత్రం ప్రేక్షకులను నిరాశపర చదు.



మెగా సంబరం

- ఘనంగా సాయి దుర్గా తేజ్ నిశ్చితార్థం

మెగా కుటుంబంలో మరో కథానాయకుడు ఓ ఇంటివాడు కాబోతున్నాడు. చిరంజీవి మేనల్లుడు, యువ నటుడు సాయి దుర్గా తేజ్ త్వరలో పెళ్లిపీట లెక్కబోతున్నాడు. ఆయన వివాహం చేసుకోబోయే అమ్మాయి పేరు కిరణ్. గురువారం కుటుంబ సభ్యులు, స్నేహితుల సమక్షంలో వీరి నిశ్చితార్థం జరిగింది. ఇందుకు సంబంధించిన ఫొటోను నటుడు రామ్‌చరణ్ పంచుకుని శుభాకాంక్షలు చెప్పారు.

డిసెంబరు 10న హైదరాబాద్‌లో సాయి తేజ్–కిరణ్‌ల వివాహం జరగనుంది. గురువారం జరిగిన నిశ్చితార్థ వేడుకలో తల్లిదండ్రులు డాక్టర్ శివప్రసాద్, విజయ్ దుర్గా, సోదరుడు వైష్ణవ్ తేజ్, అత్తయ్య–మావయ్య చిరంజీవి, సురేఖలతో పాటు, రామ్‌చరణ్, అల్లు అర్జున్, అల్లు స్నేహారెడ్డి, అల్లు బాబీ, వరుణ్‌తేజ్, లావణ్య త్రిపాఠి, వాయువ్ తేజ్, నాగబాబు, పద్మజ, నిహారిక కొణిదెల, అల్లు అరవింద్, అల్లు నిర్మల, అల్లు శిరీష్, నయనిక రెడ్డి, అఖీరా నందన్, ఆద్య సహా మెగా కుటుంబం ఈ వేడుకలో పాల్గొంది. సాయితేజ్ స్నేహితులు మంచు మనోజ్, మౌనికా రెడ్డి, నవీన్ విజయ్ కృష్ణ, హర్ష చెముడు, వెంకీ కుడుముల, హర్షిత్‌రెడ్డి తదితరులు కూడా ఈ వేడుకకు హాజరయ్యారు.





బిజినెస్ BUSINESS

ఆరో రోజూ అదే దూకుడు



- లాభాల్లో దూసుకెళ్లిన దేశీయ మార్కెట్లు
- 2,009 పాయింట్ల వద్ద ముగిసిన సెన్సెక్స్
- మూడు నెలల గరిష్ఠ స్థాయికి నిఫ్టీ

ముంబై: దేశీయ స్టాక్ మార్కెట్లు వరుసగా ఆరో రోజూ భారీ లాభాలతో దూసుకెళ్లాయి. పశ్చిమాసియాలో యుద్ధ ఉద్రిక్తతలు తగ్గే అవకాశాలపై ఆశలు, ముడిచమురు ధరల తగ్గుదల, విదేశీ పెట్టుబడుల రాకతో గురువారం దలాల్ స్ట్రీట్‌లో కొనుగోళ్ల జోరు కొనసాగింది. అమెరికా మధ్యంతర ఎన్నికల్లో డెమోక్రటిక్ పార్టీ కాంగ్రెస్‌లోని ఉభయ సభలపై పట్టు సాధించడం కూడా మదుపర్ల సెంటిమెంట్‌ను బలపరిచింది. దీంతో బీఎస్ఈ సెన్సెక్స్ 2,008.61 పాయింట్లు (2.60 శాతం) ఎగబాకి 79,310.01 వద్ద ముగిసింది. ఒక దశలో 2,168.63 పాయింట్లు పెరిగి 79,470.03 స్థాయిని తాకింది. ఎన్ఎస్ఈ నిఫ్టీ 576 పాయింట్లు (2.40 శాతం) లాభపడి 24,536.60 వద్ద స్థిరపడింది. ఆగస్టు 7 తర్వాత నిఫ్టీకి ఇదే అత్యధిక ముగింపు స్థాయి. గత ఆరు వరుస ట్రేడింగ్ సెషన్లలో సెన్సెక్స్ మొత్తం 6,063.98 పాయింట్లు (8.27 శాతం), నిఫ్టీ 1,837.75 పాయింట్లు (8 శాతం) చొప్పున పెరిగాయి. బుధవారం విదేశీ సంస్థాగత పెట్టుబడిదారులు (ఎఫ్ఐఐలు) రూ.7,284.03 కోట్ల విలువైన ఈక్విటీలను కొనుగోలు చేసినట్లు స్టాక్ ఎక్స్ఛేంజీల గణాంకాలు వెల్లడించాయి. రెండో త్రైమాసిక ఆర్థిక ఫలితాలు ఆశాజనకంగా ఉండటం, విదేశీ పెట్టుబడుల కొనుగోళ్ల పుంజుకోవడం మార్కెట్లకు మరింత బలాన్నిచ్చాయి.

ఆటో, బ్యాంకింగ్ షేర్ల జోరు

సెన్సెక్స్‌లోని 30 కంపెనీల్లో బజాజ్ ఫైనాన్స్ అత్యధికంగా 7.77 శాతం లాభపడింది. ఇంటర్‌గ్లోబ్ ఏవియేషన్ 5.80 శాతం, ఐసీఐసీఐ బ్యాంక్ 5.29 శాతం, మారుతీ 5.28 శాతం, మహీంద్రా అండ్ మహీంద్రా 5.15 శాతం, బజాజ్ ఫిన్‌సర్వ్ 4.66 శాతం చొప్పున పెరిగాయి. ఎన్‌టీపీసీ, భారత్ ఎలక్ట్రానిక్స్, అదానీ పోర్ట్స్, ఐటీసీ షేర్లు నష్టాలను చవిచూశాయి. బీఎస్ఈ రంగాల వారీ సూచీల్లో ఆటో 4.13 శాతం, ఫైనాన్షియల్ సర్వీసెస్ 3.77 శాతం, ప్రైవేటు బ్యాంకులు 3.64 శాతం, రియల్టీ 3.37 శాతం, ప్రభుత్వ రంగ బ్యాంకులు 3.15 శాతం చొప్పున లాభపడ్డాయి. క్యాపిటల్ గూడ్స్, విద్యుత్, టెలికమ్యూనికేషన్స్ రంగాలు మాత్రం వెనుకబడ్డాయి. మిడ్‌క్యాప్ సెలెక్ట్ సూచీ 1.79 శాతం పెరగ్గా, స్మాల్‌క్యాప్ సెలెక్ట్ సూచీ 0.22 శాతం లాభపడింది. బీఎస్ఈలో మొత్తం 2,994 షేర్లు లాభాల్లో ముగియగా, 1,453 నష్టపోయాయి. మరో 200 షేర్లలో ఎలాంటి మార్పు లేదు.

చమురు ధరల తగ్గుదలతో ఊరట

అమెరికా మధ్యంతర ఎన్నికల ఫలితాలు భారత మార్కెట్లకు కొత్త ఉత్సాహాన్నిచ్చాయని జియోజిత్ ఇన్వెస్ట్‌మెంట్స్ రీసెర్చ్ విభాగం అధిపతి వినోద్ నాయర్ పేర్కొన్నారు. వాషింగ్టన్ వైఖరిలో సంయమనం పెరిగితే ఇరాన్‌తో ఉద్రిక్తతలు, సుంకాల వివాదాలు తగ్గే అవకాశముందని మదుపర్లు భావిస్తున్నట్లు తెలిపారు. భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు, ఇంధన సరఫరాకు ముప్పు తగ్గుతాయన్న అంచనాలతో ముడిచమురు ధరలు దిగివచ్చాయని వివరించారు. అమెరికా ట్రెజరీ బాండ్ల రాబడులు, డాలర్ విలువ తగ్గడం కూడా భారత్ ద్రవ్యోల్బణం, విదేశీ చెల్లింపుల పరిస్థితిపై ఒత్తిడిని తగ్గించిందన్నారు. అంతర్జాతీయ మార్కెట్‌లో బ్రెంట్ క్రూడ్ ధర 1.59 శాతం పెరిగి బ్యారెల్ 96.12 డాలర్ల వద్ద ట్రేడయింది. అయితే అంతకుముందు సెషన్‌లో నమోదైన కనిష్ఠ స్థాయిల నుంచి కొంత కోలుకున్నప్పటికీ, గత వారం ధరలతో పోలిస్తే తక్కువ స్థాయిలోనే కొనసాగింది.

అమెరికా మార్కెట్లలోనూ భారీ ర్యాలీ

ట్రంప్ రిపబ్లికన్ పార్టీకి అమెరికా మధ్యంతర ఎన్నికల్లో ఎదురుదెబ్బ తగిలి, డెమోక్రటిక్ పార్టీ సెనేట్, ప్రతినిధుల సభ రెండింటిపైనా నియంత్రణ సాధించింది. టెక్సాస్, జార్జియా, ఐవా, ఒహాయో వంటి రిపబ్లికన్లకు బలమైన రాష్ట్రాల్లోనూ డెమోక్రాట్లు గవర్నర్ పదవులను కైవసం చేసుకున్నారు. ఈ పరిణామాలు అంతర్జాతీయ మార్కెట్లపై ప్రభావం చూపాయి. బుధవారం అమెరికా మార్కెట్లు భారీ లాభాలతో ముగిశాయి. డౌజోన్స్ 3.03 శాతం, ఎస్‌అండ్‌పీ 500 సూచీ 1.58 శాతం, నాస్‌డాక్ 1.44 శాతం చొప్పున పెరిగాయి. ఆసియా మార్కెట్లలో దక్షిణ కొరియా కోస్పి, జపాన్ నిక్కీ నష్టాలతో ముగియగా, షాంఘై, హాంకాంగ్ సూచీలు లాభపడ్డాయి. యూరప్ మార్కెట్లు సానుకూలంగా ట్రేడయ్యాయి.

ఎల్ఐసీ లాభాల్లో 20శాతం వృద్ధి

- రెండో త్రైమాసికంలో రూ.12,076 కోట్ల నికర లాభం

న్యూఢిల్లీ: ప్రభుత్వ రంగ జీవిత బీమా దిగ్గజం లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎల్ఐసీ) ప్రస్తుత ఆర్థిక సంవత్సరం రెండో త్రైమాసికంలో మెరుగైన ఆర్థిక ఫలితాలను నమోదు చేసింది. గత ఏడాది ఇదే కాలంతో పోలిస్తే నికర లాభం 20శాతం పెరిగి రూ.12,076 కోట్లకు చేరింది. గత ఆర్థిక సంవత్సరం సెప్టెంబరు త్రైమాసికంలో సంస్థ రూ.10,053 కోట్ల లాభాన్ని ఆర్జించింది. పునరుద్ధరణ ప్రీమియం, నికర ప్రీమియం వసూళ్లు పెరగడం లాభాల వృద్ధికి దోహదపడినట్లు ఎల్ఐసీ వెల్లడించింది. సమీక్షా త్రైమాసికంలో సంస్థ మొత్తం ఆదాయం రూ.2,62,739 కోట్లకు చేరింది. గత ఏడాది ఇదే సమయంలో నమోదైన రూ.2,39,614 కోట్లతో పోలిస్తే గణనీయంగా పెరిగింది. నికర ప్రీమియం ఆదాయం రూ.1,26,479 కోట్ల నుంచి రూ.1,47,018 కోట్లకు చేరింది. పునరుద్ధరణ ప్రీమియం కూడా రూ.64,996 కోట్ల నుంచి రూ.68,375 కోట్లకు పెరిగింది. అయితే కొత్త పాలసీల ద్వారా వచ్చే తొలి ఏడాది ప్రీమియం మాత్రం స్వల్పంగా తగ్గింది. గత ఏడాది ఇదే త్రైమాసికంలో రూ.10,836 కోట్లుగా ఉండగా.. ఈసారి రూ.10,432 కోట్లకు పరిమితమైంది.

33.95శాతం పెరిగిన కొత్త వ్యాపార విలువ

2026 సెప్టెంబరుతో ముగిసిన ఆరు నెలల కాలంలో కొత్త వ్యాపార విలువ (వీఎన్‌బీ) రూ.6,846 కోట్లకు చేరింది. గత ఏడాది ఇదే కాలంలో నమోదైన రూ.5,111 కోట్లతో పోలిస్తే 33.95 శాతం వృద్ధి సాధించింది. నికర వీఎన్‌బీ మార్జిన్ కూడా 17.6 శాతం నుంచి 22.3 శాతానికి పెరిగింది. ఈ మార్జిన్ మరింత మెరుగుపడే అవకాశముందని ఎల్ఐసీ ఎండీ, సీఈవో ఆర్. దొరైస్వామి తెలిపారు. అధిక విలువ కలిగిన పాలసీల విక్రయాలపై సంస్థ దృష్టి సారిస్తోందని, మూడో, నాలుగో త్రైమాసికాల్లో మరింత వృద్ధికి అవకాశముందని పేర్కొన్నారు. తొలి ఏడాది ప్రీమియం తగ్గడానికి మార్కెట్ పరిస్థితులే ప్రధాన కారణమని దొరైస్వామి వివరించారు. మార్కెట్లు మందకొడిగా ఉన్నప్పుడు యూనిట్ లింక్డ్ ఇన్సూరెన్స్ ప్లాన్ల (యులిప్)లో పెట్టుబడులు తగ్గుతాయని చెప్పారు. మార్కెట్ పడిపోయినప్పుడు కూడా పెట్టుబడులు పెట్టడం ప్రయోజనకరమని అభిప్రాయపడ్డారు.

పెరిగిన నిర్వహణ వ్యయాలు.. ఆస్తులు

సమీక్షా త్రైమాసికంలో ఎల్ఐసీ మొత్తం వ్యయాలు కూడా రూ.2,30,160 కోట్ల నుంచి రూ.2,52,116 కోట్లకు పెరిగాయి. సెప్టెంబరు 30 నాటికి సంస్థ నిర్వహణలోని ఆస్తుల విలువ (ఏయూఎం) రూ.59.60 లక్షల కోట్లకు చేరింది. గత ఏడాది ఇదే సమయానికి ఇది రూ.57.22 లక్షల కోట్లుగా ఉంది. వార్షిక ప్రాతిపదికన 4.16 శాతం వృద్ధి నమోదైంది. సంస్థ సాల్వెన్సీ నిష్పత్తి 2.13 నుంచి 2.35కు మెరుగుపడింది. అయితే భారతీయ ఎంబెడెడ్ విలువ (ఐఈవీ) మాత్రం గత ఏడాదితో పోలిస్తే 1.95 శాతం తగ్గి రూ.7,97,378 కోట్లకు చేరింది.



ఆస్ట్రాజెనెకాకు లాభాలు

- రూ.729 కోట్లకు పెరిగిన ఆదాయం
- కొత్త సీఎఫ్ఓగా అతుల్ టాండన్ నియామకం

న్యూఢిల్లీ: ప్రముఖ ఔషధ తయారీ సంస్థ ఆస్ట్రాజెనెకా ఫార్మా ఇండియా ప్రస్తుత ఆర్థిక సంవత్సరం రెండో త్రైమాసికంలో మెరుగైన ఫలితాలను నమోదు చేసింది. గత ఏడాది ఇదే కాలంతో పోలిస్తే నికర లాభం 14.95 శాతం పెరిగి రూ.62.33 కోట్లకు చేరింది. గత ఆర్థిక సంవత్సరం సెప్టెంబరు త్రైమాసికంలో సంస్థ రూ.54.22 కోట్ల లాభాన్ని ఆర్జించింది. ఆదాయంలో వృద్ధి నమోదవడం లాభాల పెరుగుదలకు దోహదపడినట్లు కంపెనీ స్టాక్ ఎక్స్ఛేంజీలకు సమర్పించిన నివేదికలో వెల్లడించింది. సమీక్షా త్రైమాసికంలో కార్యకలాపాల ద్వారా వచ్చిన ఆదాయం రూ.559.09 కోట్ల నుంచి రూ.729.10 కోట్లకు పెరిగింది. ఇదే సమయంలో మొత్తం వ్యయాలు కూడా గత ఏడాది రూ.487.15 కోట్లతో పోలిస్తే ఈసారి రూ.640.77 కోట్లకు చేరాయి. కంపెనీ చీఫ్ ఫైనాన్షియల్ ఆఫీసర్ (సీఎఫ్ఓ)గా అతుల్ టాండన్‌ను నియమించినట్లు ఆస్ట్రాజెనెకా ప్రకటించింది. ఈ నియామకం నవంబరు 9 నుంచి అమల్లోకి రానుంది. కాగా, గురువారం బీఎస్ఈలో కంపెనీ షేరు ధర 1.10 శాతం తగ్గి రూ.6,294.90 వద్ద ముగిసింది. మార్కెట్ ముగిసిన తర్వాత కంపెనీ ఆర్థిక ఫలితాలను ప్రకటించింది.

ధన్‌తేరస్ ఎఫెక్ట్..

పసిడి ధరకు మళ్లీ రెక్కలు

- ఒక్కరోజే రూ.2,200 పెరుగుదల
- పండుగ కొనుగోళ్లతో జోష్‌లో మార్కెట్లు



న్యూఢిల్లీ: ధన్‌తేరస్ పండుగకు ముందు బంగారం ధర మరోసారి భగ్గుమంది. దేశ రాజధాని ఢిల్లీలో గురువారం పది గ్రాముల పసిడి ధర రూ.2,200 పెరిగి రూ.1,48,800కు చేరింది. నగల వ్యాపారులు, రిటైలర్లు పెద్దఎత్తున కొనుగోళ్లు చేపట్టడంతో వరుసగా రెండో రోజూ ధరలు పెరిగాయి. వెండి కూడా అదే బాటలో పయనించింది. కిలో ధర రూ.1,500 పెరిగి రూ.1,94,500కు చేరింది. పండుగ సీజన్‌లో కొనుగోళ్లకు డిమాండ్ పెరగడంతో బులియన్ మార్కెట్‌లో సందడి నెలకొంది. ఆలిండియా సరాఫా అసోసియేషన్ గణాంకాల ప్రకారం.. 99.9 శాతం స్వచ్ఛత కలిగిన పది గ్రాముల బంగారం ధర అన్ని పన్నులతో కలిపి రూ.1,46,600 నుంచి రూ.1,48,800కు పెరిగింది. వెండి ధర కూడా కిలోకు రూ.1,93,000 నుంచి రూ.1,94,500కు చేరింది. శుక్రవారం ధన్‌తేరస్, ఆదివారం దీపావళి పండుగలు ఉండటంతో నగల వ్యాపారులు, రిటైలర్లు, హోల్‌సేల్ విక్రయదారులు ముందుగానే నిల్వలు పెంచుకుంటున్నారు. పెట్టుబడుల కోసం కొనుగోళ్లు చేయడం కూడా ధరల పెరుగుదలకు దోహదపడుతోందని మార్కెట్ వర్గాలు తెలిపాయి.

ఏడాదిలో 13శాతం పెరిగిన పసిడి

గతేడాది అక్టోబరు 18న ధన్‌తేరస్ సందర్భంగా పది గ్రాముల బంగారం ధర రూ.1,32,400గా ఉండగా, వెండి కిలో ధర రూ.1.70 లక్షలుగా నమోదైంది. అప్పటి నుంచి ఇప్పటివరకు బంగారం ధర సుమారు 13 శాతం పెరిగిందని మోనార్క్ పీఎంఎస్ అసిస్టెంట్ ఫండ్ మేనేజర్ ధ్రువ్ జోగ్లేకర్ తెలిపారు. దేశీయ మార్కెట్‌లో పది గ్రాముల ధర రూ.1.40 లక్షల నుంచి రూ.1.48 లక్షల మధ్య కదలాడుతోందన్నారు. ఈ ఏడాది తీవ్ర ఒడుదొడుకులు ఉన్నప్పటికీ బంగారం పెట్టుబడిదారులకు మెరుగైన రాబడులు అందించిందని పేర్కొన్నారు. అంతర్జాతీయ మార్కెట్‌లోనూ పసిడి ధరలు పుంజుకున్నాయి. ఔన్సు బంగారం ధర 65.12 డాలర్లు (దాదాపు 2 శాతం) పెరిగి 4,125.25 డాలర్లకు చేరింది. వెండి ధర కూడా ఒక శాతం పెరిగి ఔన్సుకు 52.73 డాలర్లకు చేరుకుంది.

Published And Owned By Adula Thirupathi, And Printed By Bommakanti Vinod Kumar, At Vangs Global Technologies Llp, #1-5-431/20/4, Jonnabanda, Old Alwal, Medchal Malkajgiri, Telangana - 500010. And Published From D. No.: 8-3-228/157/A/1a, Rehmath Nagar, Jawahar Nagar, Yousufguda, Hyderabad, Telangana - 500045. **Editor: Adula Thirupathi. PRGI Regd No: TGTEL/26/A6187**, Email: Prajanaava@Gmail.Com. Phone No: 99484 33277.